## మన ఆలోచనలకు అందనంతగా ఏఐ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

## దోచుకో..పంచుకో..

ఏర్పాటు చేసిన ఆయన రాష్ట్ర పరిస్థితులపై మాట్లాడారు. చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు పక్కదోవ పట్టాయన్నారు.. దోచుకో.. పంచుకో.. తినుకో అన్నట్లుగా టీడీపీ నేతల వ్యవహారం ఉందని విమర్శించారు.. వనరులు మొత్తం దోచేస్తున్నారన్నారు.. ఆయనకు ఒక విమానం.. దాంతో ఒక హెలికాప్టర్ ఉందని.. లోకేష్, పవన్‌కు కూడా సేమ్ అలాగే ఉన్నాయన్నారు. కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తాడు.. తర్వాత రోజు ఉదయాన్నే విజయవాడ వస్తారని విమర్శించారు. ప్రైవేట్ ఫ్లైట్‌లో కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తారు.. టీవీలో చూస్తే మ్యాచ్ కనిపించదా?.. నేను కూడా మ్యాచ్ టీవీలోనే చూశానన్నారు. అప్పులపై మళ్ళీ మళ్ళీ గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారని.. ఎన్నిసార్లు సాక్ష్యాలు, ఆధారాలు చూపినా అదే అబద్ధాలు ఆడుతున్నారన్నారు.. కుక్క తోక వంకర అన్నట్లుగా చంద్రబాబు వ్యవహారం ఉందని తీవ్రంగా విమర్శించారు.. ప్రజలకు తెలిసిపోతుంది అని బ్జడెట్ పేపర్స్ లో అప్పుల టేబుల్ ఎత్తివేశారన్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. ఇక్కడ దాచిపెట్టవచ్చు కానీ ఇతర నివేదికల్లో ఏమీ చేయలేరని తెలిపారు.. ఎవరి హయాంలో ఎంత అప్పు అనేది కాగ్ విడుదల చేసిన లెక్కలు చూసినా కనిపిస్తుందని క్లియర్ గా ఉంటుందని మాజీ సీఎం జగన్ అన్నారు.. 2023-24 కు రాష్ట్రానికి సంబంధించిన అప్పులు మొత్తం రూ. 2, 57, 509 కోట్లు.. చంద్రబాబు దిగితే నాటికి రూ. 3.90 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు.. లెక్కలు ఎంత క్లియర్‌గా ఉన్నా చంద్రబాబు మాత్రం గ్లోబెల్స్ ప్రచారం ఆపరని.. తమకు రూ. 9 లక్షల కోట్లు అప్పులు మిగిల్చి వెళ్లారని ఘోరంగా అబద్దాలు ఆడుతున్నారన్నారు? ఈ ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో చేసిన అప్పులు రూ. 3.17, 448 కోట్లు అని ఆరోపించారు.. వాస్తవాలు ఆధారాలతో కనిపిస్తున్నా బడ్జెట్ డాక్యుమెంట్స్‌తో గేమ్ ఆడుతూనే ఉంటారన్నారు..

## ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం అని ఆయన అన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక - ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పవన్ అన్నారు.

## జాతిపిత గాంధీతో కెసిఆర్‌కు పోలికా

ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశానికి జాతిపిత ఒక్కరేనని, ఆయన మహాత్మా గాంధీ అని.. అలాంటి మహనీయుడితో కెసిఆర్‌ను పోల్చడం గాంధీజీని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. అసలు కెసిఆర్ కు జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు. నిజంగానే కెసిఆర్ జాతిపిత అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎందుకు స్పందించడం లేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత, అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎందుకు నిలదీయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సెంటిమెంట్‌ను వాడుకుని రాజకీయాలు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తీర్చే ఉద్దేశం కెసిఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని కడియం ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి, ఓటు వేయడానికి ఇష్టపడలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కూలిపోయేలా నిర్మించడమే కాకుండా, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాళా తీయించారు. ఎన్నో స్కామ్‌లలో ఇరుక్కున్న నేతను జాతిపిత అని ఎలా పిలుస్తారని ఆయన నిప్పులు చెరిగారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని కడియం దుయ్యబట్టారు. వారి అహంకారం, అహంభావం వల్లే ప్రజలు వారికి దూరమయ్యారని, ఇప్పటికైనా చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారని, ఇది ఎవరి సొత్తు కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి ప్రవర్తించకపోతే భవిష్యత్తులో ప్రజలు మరింత గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

## అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు

అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సుమారు రూ.2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే.. చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైసీపీపై పయ్యావుల విమర్శలు గుప్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో భాగంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూనే.. వైసీపీ గత పాలనపై మంత్రి మండిపడ్డారు. 'వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్' అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే స్టాట్యూటరీ వార్నింగ్ నిరంతరం ఇస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొందించుకోవాలని సూచించారు. కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన నష్టాలను మంత్రి సభలో ఏకరువు పెట్టారు. సీఎం చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే... కియా, హెచ్‌సీఎల్, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తుచేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్, వ్యాన్ పిక్, బ్రాహ్మణి స్టీల్స్‌కు భూములిచ్చినా.. ఒక్క ఎంఎస్ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్ అంశంపై సభలో పయ్యావుల ఆసక్తికర కామెంట్లు చేశారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చొరవతో పరిశ్రమల్లోనే కాదు.. పొలాల్లో కూడా పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పొలాలను కొంటున్నారని, దానిమ్మ పండిస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్ రాబోతోందం టూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, రాయలసీమ ప్రాజెక్టులకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని మంత్రి పయ్యావుల వివరించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులను ఒక్క సంతకంతో రద్దు చేశారని జగన్‌పై ÷ర్ అయ్యారు.

## శెభాష్.. ఇలాగే పనిచేయండి

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు హామీని నెరవేర్చాం. గృహ అవసరాలకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం. ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం. ప్రపంచ స్థాయిలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా రాష్ట్రంలోని ప్రతి నగరాన్నీ అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం" అని రేవంత్ వివరించారు. ప్రజలు సంతోషంగా ఉన్నారని.. అందుకే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని కట్టబెట్టారని చెప్పారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెసకే పట్టం కట్టారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆ రెండు స్థానాల్లో విజయం సాధించామని తెలిపారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించామని చెప్పారు. 'మీ ప్రజెంటేషన్ బాగుంది. కానీ.. మంత్రులు, పీసీసీ చీఫ్ ఏమంటారు?' అని రాహుల్ ప్రశ్నించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి సారథ్యంలో సమష్టిగా పనిచేస్తున్నామని మంత్రులు చెప్పగా.. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో ముందుకెళ్తున్నాయని పీసీసీ చీఫ్ బదులిచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**గ్యారెంటీలు, హామీలన్నీ అమలు చేయండి** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సహా హామీలన్నీ అమలు చేయాలని అధిష్ఠానం సూచించినట్లు తెలిసింది. బీఆర్ఎస్, బీజేపీ పరిస్థితి ఏంటని రాహుల్ అడగ్గా.. బీఆర్ఎస్ పని అయిపోయిందని, బీజేపీ గతం కంటే మరింత బలహీనపడిందని సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. కరీంనగర్ సంగతి ఏంటని రాహుల్ ప్రశ్నించగా.. ఆ ఒక్క స్థానంలోనే బీజేపీ గెలిచిందని, స్థానిక పరిస్థితుల ప్రభావంతో అలా జరిగిందని సీఎం, పీసీసీ చీఫ్ వివరించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీఆర్ఎస్, బీజేపీని మరింత కట్టడి చేయాలని రాహుల్ సూచించినట్లు సమాచారం. 2029 ఎన్నికలపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలని చెప్పినట్లు తెలిసింది. ఇలాగే ప్రభుత్వం, పార్టీ కలిసి ముందుకు వెళ్లాలని, రాబోయే మూడేళ్లలో కాంగ్రెసను రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మార్చాలని సూచించినట్లు సమాచారం. మేడారం జాతర వివరాలను అడిగిన రాహుల్.. వన దేవతల ప్రాశస్త్యంపై జాతీయ స్థాయిలో ఒక సినిమా తీస్తే బాగుంటుందని అన్నట్లు తెలిసింది. గిగ్ వర్కర్లకు న్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న కొత్త విధానం గురించి కూడా ఆరా తీశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో నిలవడాన్ని రాహుల్ ప్రశంసించారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన బాగుందని చెప్పారు. త్వరలో మరోసారి మంత్రులను ఢిల్లీకి పిలుస్తామని అప్పుడు వేర్వేరుగా పిలిచి మాట్లాడతామని రాహుల్ చెప్పినట్లు సమాచారం.

**రేవంత్, మహేశ్, ఉత్తమ్, భట్టిలతో ప్రత్యేకంగా..** రేవంత్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌లతో ఖర్గే, రాహుల్, వేణుగోపాల్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. త్వరలో జరగబోయే రాజ్యసభ ఎన్నికలు, అభ్యర్థుల ఖరారు, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీలో రాజగోపాల్‌రెడ్డి అంశంపై చర్చ జరిగినట్లు తెలిసింది. రాజగోపాల్‌ను ఢిల్లీకి పిలిచి తామే స్వయంగా మాట్లాడతామని రాహుల్, ఖర్గే చెప్పినట్లు సమాచారం. మంత్రుల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నట్లు తరచూ మీడియాలో వస్తోందని, దానిపై శ్రద్ధ పెట్టాలని సూచించినట్లు తెలిసింది. అలాగే, రెండు రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపైనా చర్చ జరిగింది. ఒక స్థానంలో మళ్లీ అభిషేక్ సింఘ్వీకి అవకాశం ఇవ్వడంపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. మరో అభ్యర్థిపై వారంలో మళ్లీ పిలుస్తామని, అప్పుడు ఖరారు చేద్దామని రాహుల్, ఖర్గే చెప్పినట్లు తెలిసింది. చిన్నచిన్న సమస్యలను పరిష్కరించుకుంటే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఉంటుందని పేర్కొన్నట్లు సమాచారం.

## అసెంబ్లీలో చేనేత సందడి

కూటమి ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంగా అమరావతి అసెంబ్లీ ఆవరణలో రాష్ట్ర చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో గురువారం 12 చేనేత స్టాళ్లను ఏర్పాటు చేసింది. ఈ స్టాళ్లలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన, ప్రపంచ గుర్తింపు పొందిన చేనేత దుస్తుల విక్రయాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఆయన వెంట డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, చేనేత మంత్రి సవిత, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు. అనంతరం చేనేత క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ చేనేత దుస్తులు ధరించి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ క్యాడర్‌కు రోల్ మోడల్‌గా నిలవాలన్నారు. ఆకర్షణీయమైన రంగుల్లో ఉన్న చేనేత చీరలు, షర్ట్‌లు, మోదీ జాకెట్ల కొనుగోలుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి అనుచరులు, అధికారులు ఆసక్తి చూపారు. స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చీరలు, షర్ట్ మెటీరియల్ కొనుగోలు చేశారు. చేనేత వస్త్రాల కొనుగోలుకు విశేష స్పందన లభించడంతో నేతన్నలు ఆనందం వ్యక్తం చేశారు. తొలిరోజు రూ.10 లక్షల వరకూ అమ్మకాలు జరిగినట్లు మంత్రి సవిత తెలిపారు. మొదటి రోజు బోణీ అదిరిందని, మరో ఆరు రోజులపాటు ఈ స్టాళ్లు నిర్వహిస్తామని తెలిపారు. కొందరు ఎమ్మెల్యేలు రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల విలువైన చీరలు కొన్నారు. కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా పాల్గొన్నారు.

## పోలీసుల లాఠీతో కాంగ్రెస్ రాజకీయం!

### దాడులకు గురైన బీఆర్ఎస్ నేతలపైనే కేసులా?: హరీశ్

### ఆదిలాబాద్ జైల్లో బాల్క సుమన్‌తో ములాఖత్

ప్రజాతీర్పును కాదని పోలీసుల లాఠీతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల బీఆర్ఎస్ నేతలను బెదిరించేందుకే పోలీసులు కవాతులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ అండదండలతో పోలీసులు, అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, వారికి భవిష్యత్తుల్లో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. గురువారం ఆదిలాబాద్ జైల్లో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో ఆయన ములాఖత్ అయ్యారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలపై దాడులు చేసి తిరిగి వారిపైనే ప్రభుత్వం అక్రమకేసులు బనాయించి జైల్లో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎసకు ప్రజలు భారీ మెజారిటీ ఇచ్చారని, మొత్తంగా 22 వార్డుల్లో 14వార్డులను బీఆర్ఎస్ కైవసం చేసుకుందన్నారు. దీన్ని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోయారని, తొలిరోజు చైర్మన్ ఎన్నికను రసాభాస చేసి వాయిదా వేశారని, మహిళా కౌన్సిలర్లపై మంత్రి వివేక్ అనుచితంగా ప్రవర్తించినా పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. రెండో రోజు ఎమ్మెల్యే కోవ లక్ష్మితో పాటు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఎన్నిక జరిగే చోటుకు 2కి.మీ దూరంలోనే పోలీసులు అడ్డుకున్నారని.. అదే సమయంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అనుమతించారన్నారు. దీన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్, బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయని ఆరోపించారు. బాధితులపైనే పోలీసులు అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు. అయితే సమీపంలోని ఆసిఫాబాద్, లక్షెట్టిపేట, రామగుండం, కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జైలులో కాకుండా 200ల కి.మీల దూరంలో ఉన్న ఆదిలాబాద్ జైలుకు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. కనీసం భోజనం కూడా పెట్టకుండా తమనేతలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలంటూ ఆదిలాబాద్ జైలు ప్రధాన గేటు ముందు బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు.



## నిరుద్యోగులకు ఉగాది కానుక

ఖరారు చేసింది. రాబోయే ఉగాది పండగ సందర్భంగా ఈ ప్రకటన విడుదల చేసేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. పాఠశాల విద్యాశాఖ సేకరించిన ప్రాథమిక సమాచారం ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,600 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.

మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్, సంక్షేమ పాఠశాలలు: 1,200 పోస్టులు.

ప్రభుత్వ, పంచాయతీరాజ్, పురపాలక పాఠశాలలు: 1,700 పోస్టులు.

స్పెషల్ ఎడ్యుకేషన్ (ప్రత్యేక విద్య) పోస్టులు: 700 వరకు. గత ఏడాది ఏప్రిల్‌లో 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా, అర్హులైన అభ్యర్థులు లేక మిగిలిపోయిన పోస్టులను కూడా ఇందులో కలిపే అవకాశం ఉంది. కొత్త డీఎస్సీ కోసం ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు సిలబస్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గత డీఎస్సీకి అనుసరించిన సిలబస్, మార్గదర్శకాలనే ఈసారి కూడా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభ్యర్థులకు సమయం తక్కువగా ఉన్నందున, తొలుత భావించిన 'ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ', 'కంప్యూటర్ టెస్టులను' ప్రస్తుతానికి వాయిదా వేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు బోధించే ఒప్పంద ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెయిటేజీ ఇచ్చే దిశగా ఆలోచిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పదేళ్ల సర్వీసు ఉండి టెట్ పాసైన సుమారు 800 మందికి మినిమం టైమ్ స్కేల్ అమలు చేయనున్నారు. వీరు శాశ్వత ఉద్యోగం సాధించాలంటే డీఎస్సీ రాయాల్సి ఉంటుంది. అయితే వీరికి కొంత వెయిటేజీ ఇచ్చే అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. విద్యాశాఖ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి ఫైనాన్స్ క్లియరెన్స్ ప్రక్రియ తుది దశలో ఉంది. ఉగాది నాటికి పోస్టుల సంఖ్యలో స్వల్ప మార్పులు (పెరిగే అవకాశం) ఉండవచ్చు.

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని, సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

## కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్లు

ప్రశ్నోత్తరాలతో సభను మొదలుపెట్టారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. కర్నూలు పార్లమెంట్ చుట్టు పక్కల ఎక్కవ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. క్లస్టర్ యూనివర్సిటీల్లో ఫోకస్ స్జబెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. అందుకే స్పెషలైజేషన్‌లపైనా శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే అకాడమిక్ ఇయర్‌లో పెండింగ్ నిధులు మంజూరు చేస్తామని మంత్రి లోకేశ్ సభలో పేర్కొన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగుల వేతనాలను 50 శాతం పెంచే ఉద్దేశం ఉందా అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు ప్రశ్నించారు. వీరంతా చాలా తక్కువ జీతాలతో పనిచేస్తున్నారని తెలిపారు. వారి జీతభత్యాలు పెంచాలని, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పార్థసారధి కస్తూరిబా బాలికా విద్యాలయాలపై మాట్లాడారు. కస్తూరిబా బాలికా విద్యాలయాల్లో ఆడపిల్లలకు గొప్పగా విద్యనందిస్తున్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం 79 శాతం ఉత్తీర్ణత ఉన్న స్కూళ్లు త్వరలో 90 శాతం ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని కస్తూరిబా బాలికా విద్యాలయాలను ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎంత వేతనం చెల్లిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ జీతాలు ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉందని, ఈ అంశాలను కేంద్ర దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి లోకేశ్. త్వరలోనే వాటిని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. డీఎస్సీలో కర్నూలు జిల్లాకు అదనపు ఉపాధ్యాయులను శాంక్షన్ చేశామన్నారు. త్వరలోనే డీఎస్సీని జాబ్ క్యాలెండర్ కింద విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. గతంలో క్రైస్తవ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయా అని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అసెంబ్లీలో ప్రశ్న లేవనెత్తారు. గుంటూరులో క్రిస్టియన్ భవన్ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని అడిగారు ఎమ్మెల్యే. దీనిపై మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సమాధానం ఇస్తూ.. క్రైస్తవ ఆస్తుల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. జగన్ క్రిస్టియన్ కాదని అనుకుంటున్నానని... ఎందుకు ఐదేళ్ల పాటు ఆ క్రైస్తవ భవన్ పూర్తిచేయలేదని ప్రశ్నించారు. ఎందుకు ఆయన తనహయంలో నిధులు ఇవ్వలేదని అడిగారు. ఇప్పుడు కూటమి వచ్చింది కనుక త్వరలోనే పెండింగ్ పనులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తేస్తామని హామీ ఇచ్చారు. ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం జరుగుతున్నందున జెరుసలేం యాత్రకు ఆస్కారం లేకుండా ఉందని మంత్రి ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

## నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం...

గుడ్డిగా నమ్మితే నిలువునా మోసపోయే ప్రమాదం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన సూచించారు.

**మోసగాళ్ల కొత్త ఎత్తుగడ ఇదే** సైబర్ మోసగాళ్లు ఇప్పుడు 'సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్' (ఎస్ఈవో) అనే అధునాతన టెక్నిక్‌ను, పెయిడ్ ప్రకటనలను వాడుకుంటున్నారు. బ్యాంకులు, ప్రభుత్వ పోర్టల్స్, ప్రముఖ ఈ-కామర్స్ సంస్థల పేర్లతో అచ్చుగుద్దినట్టు ఉండే నకిలీ 'ఫిషింగ్' వెబ్‌సైట్లను సృష్టిస్తున్నారు. వినియోగదారులు కస్టమర్ కేర్ నంబర్లు, ప్రభుత్వ పథకాలు లేదా ఇతర సేవల కోసం వెతికినప్పుడు, ఈ నకిలీ సైట్లు సెర్చ్ ఫలితాల్లో టాప్‌లో కనిపించేలా చేస్తున్నారు. వీటిపై 'హజూశీఅంశీతీవస' లేదా 'ూాం' అని చిన్న అక్షరాలతో ఉంటుంది. వాటిని గమనించకుండా నిజమైన వెబ్‌సైట్ అని భ్రమపడి క్లిక్ చేయగానే మోసం మొదలవుతుంది. వెబ్‌సైట్ ఓపెన్ అయిన వెంటనే వ్యక్తిగత వివరాలు, లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లు, క్రెడిట్/డెబిట్ కార్డు నంబర్లు, సీవీవీ, ఓటీపీ వంటి అత్యంత సున్నితమైన సమాచారాన్ని నమోదు చేయమని కోరతారు. ఆ వివరాలు వారికి చిక్కగానే క్షణాల్లో మీ బ్యాంకు ఖాతాను ఖాళీ చేస్తారు. కేవలం ఆర్థికంగా నష్టపరచడమే కాకుండా, మీ గుర్తింపు పత్రాలను దొంగిలించి 'ఐడెంటిటీ థెఫ్ట్'కు పాల్పడే ప్రమాదం కూడా ఉంది. అంటే మీ పేరు మీద రుణాలు తీసుకోవడం లేదా ఇతర నేరాలకు పాల్పడటం వంటివి చేయవచ్చు.

**రక్షణ కవచం అప్రమత్తతే** ఈ తరహా మోసాల బారిన పడకుండా ఉండేందుకు పోలీసులు కొన్ని కీలక సూచనలు జారీ చేశారు. ఏదైనా వెబ్‌సైట్‌ను సందర్శించే ముందు దాని చిరునామా (ఖ=ూ)ను క్షుణ్ణంగా పరిశీలించాలి. అసలు వెబ్‌సైట్ స్పెల్లింగ్‌కు, నకిలీ వెబ్‌సైట్ స్పెల్లింగ్‌కు చిన్న తేడాలుంటాయి. వీలైనంత వరకు సెర్చ్ ఇంజిన్లలో వెతకడం కన్నా, మీకు తెలిసిన అధికారిక వెబ్‌సైట్ చిరునామాను నేరుగా బ్రౌజర్ అడ్రస్ బార్‌లో టైప్ చేసి ఓపెన్ చేయడమే సురక్షితం. సెర్చ్ ఫలితాల్లో 'హజూశీఅంశీతీవస' లేదా 'ూాం' అని కనిపించే లింకులపై క్లిక్ చేసేటప్పుడు రెట్టింపు జాగ్రత్త అవసరం. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కాల్ చేయాలి లేదా అ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. ఆన్‌లైన్ ప్రపంచంలో మన అప్రమత్తతే మనకు రక్షణ కవచమని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

# పర్యావరణ హితం- ఆ ఉపాధ్యాయుడి అభిమతం




## ఆకర్షనీయంగా రూపుదిద్దుకుంటున్న బడితోట మండల విద్యాశాఖ అధికారులచే ప్రశంసలు

**శ్రీ అవధూత కాశినాయన ఫిబ్రవరి 19 (నంది పత్రిక ):** ఆ బడిలో అడుగు పెట్టగానే ఒక చిన్న ఉద్యానవనంలోకి వచ్చిన అనుభూతి కలుగుతుంది. చుట్టూ పచ్చని చెట్లు, వరుసలుగా పెరుగుతున్న కూరగాయలు, రంగురంగుల పూల మొక్కలుడ ఇవన్నీ కలిసి ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. పసి మనసులను ఇట్టే ఆకట్టుకొని, బడికి రావాలనే ఉత్సాహాన్ని విద్యార్థుల్లో నింపుతున్నాయి. అదే కాశినాయన మండలం బాలాయపల్లి పాఠశాల. ఇక్కడ ఇటీవల బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుడు ఖాసీంవల్లి తన బోధనతోనే కాదు, తన కార్యాచరణతోనూ ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్యార్థుల్లో జ్ఞాన విత్తనాలు నాటడమే కాకుండా, ప్రకృతి పట్ల ప్రేమను పెంచడం తన బాధ్యతగా భావించారు. "పర్యావరణ పరిరక్షణ అనేది పుస్తకాలలో చెప్పే పాఠం మాత్రమే కాదు, జీవన విధానంగా మారాలి" అనే భావనతో ఆయన ముందడుగు వేశారు. బడిలో విధులు చేపట్టిన వెంటనే ప్రాంగణాన్ని శుభ్రం చేయించి, విద్యాధికారుల సూచనల మేరకు కొంత స్థలాన్ని బడితోట కోసం కేటాయించారు. గ్రామస్థుల సహకారంతో అక్కడ సేంద్రియ పద్ధతుల్లో ఒక బడి తోటను ఏర్పాటు చేశారు. ఈ తోటలో మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే ఆకుకూరలు, బెండకాయ, చిక్కుడు, టమోటా, బీరకాయ, కొత్తిమీరతో పాటు పూల మొక్కలను కూడా సాగు చేస్తున్నారు. రసాయన ఎరువులకు దూరంగా, సహజ ఎరువులతో సాగు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండిస్తున్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని కాపాడుకోవడం కూడా ముఖ్యమని ఖాసీంవల్లి భావిస్తున్నారు. "ఈరోజు ఒక మొక్కను కాపాడితే రేపటి తరానికి ఒక శ్వాసను అందించినట్లే" అనే ఆలోచనతో ఆయన ప్రతి విద్యార్థిలో ప్రకృతి పట్ల బాధ్యతను నాటుతున్నారు. ఈ కృషిని గమనించిన మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ షఫీ, నిర్మల హర్షం వ్యక్తం చేశారు.

**బడితోట ఓ ప్రయోగశాలగా**

ఈ బడితోట ఇప్పుడు ఒక ప్రయోగశాలలా మారింది. ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితం కాకుండా, సాగు విధానాలను ప్రత్యక్షంగా విద్యార్థులకు చూపించే అవకాశం లభించింది. విత్తనం వేయడం నుంచి మొక్క ఎదగడం వరకు ప్రతిదీ విద్యార్థులు తమ కళ్లముందే చూస్తున్నారు. ఫలితంగా శ్రమ పట్ల గౌరవం పెరుగుతోంది. చిన్న వయసులోనే వ్యవసాయం విలువను, ప్రకృతి అవసరాన్ని అర్థం చేసుకునే అవగాహన కలుగుతోంది. పర్యావరణం మనకు ఇచ్చిన వరం. దానిని కాపాడుకోవడం మన ధర్మం. బాలాయపల్లి బడిలో జరుగుతున్న ఈ ప్రయత్నం ఒక చిన్న అడుగులా కనిపించినా, భవిష్యత్ తరాల ఆరోగ్యానికి ఇది వేసిన బలమైన పునాది. విద్యతో పాటు పర్యావరణ సంరక్షణను మిళితం చేస్తూ, ఖాసీంవల్లి చూపుతున్న మార్గం ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోంది.





# చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న ఆలయద్వారాలు మూసివేత




**శ్రీశైలం ఫిబ్రవరి 19(నంది పత్రిక)** చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన ఉదయం గం. 6.00ల నుండి రాత్రి గం. 7.30 ల వరకు ఆలయ ద్వారాలు మూసివేయబడతాయి. ఈ కారణంగా ఆలయములోని అన్నీ ఆర్జితసేవలు, పరోక్షసేవలు, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం టికెట్లు పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయి. అదే విధశీగానే సాక్షిగణపతి, హాఠకేశ్వరంఫాలధార - పంచధార ,శిఖరేశ్వరం మొదలైన పరివార ఆలయాల ద్వారాలను కూడా మూసివేయడం జరుగుతుంది. దేవస్థాన దత్తత దేవాలయాలలో కూడా యిదేవిధంగా ఆలయద్వారాలు మూసివేయబడుతాయి. 3వ తేదీ ఉదయం గం. 3.00లకు ఆలయద్వారాలు తెరచి మంగవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాత: కాలపూజలు, మహామంగళహారతులు జరిపించబడుతాయి. మహామంగళహారతులు సమయం నుంచే అనగా గం. 4. 30ల నుంచి గం. 5.30 గంటల వరకు మాత్రమే భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనం, అమ్మవారి దర్శనం కల్పించబడుతుంది. అనంతరం ఉదయం గం.6.00లకు శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయద్వారాలను మూసివేయ బడుతాయి. తిరిగి రాత్రి గం. 7.30లకు ఆలయ ద్వారాలను తెరచి ఆలయశుద్ధి, మంగళ వాయిద్యాలు, సుసాంధ్యం, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి రాత్రి గం.9.00లకు శ్రీ స్వామిఅమ్మవార్ల మహామంగళ హారతులు జరిపించబడుతాయి. మహామంగళహారతుల సమయం నుంచే అనగా రాత్రి గం.9.00ల నుండి రాత్రి గం. 10.30ల వరకు భక్తులందరికీ శ్రీ స్వామివారి అలంకార దర్శనం, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించబడుతాయి. గ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన అన్నప్రసాదవితరణ కూడా నిలుపుదల చేయబడింది.

## సచివాలయ జూనియర్ లైన్‌మెన్ ఇంట్లో

# 'తెల్ల' కార్డు వెలుగులు!

### ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో రేషన్ కార్డు.. పేదవాడి బువ్వపై కన్ను!

### నిబంధనలు సామాన్యులకేనా? పర్యవేక్షణ ఏమైంది?



**నంది పత్రిక -ప్యాపిలి** ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తోంది. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం విరుద్ధమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అక్షరాలా వేలల్లో జీతం తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులు సైతం 'పేదరికం' ముసుగు వేసుకుని ప్రభుత్వ బియ్యంపై కన్నేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్యాపిలి మండలంలోని జక్కసాని కుంట్ల గ్రామ సచివాలయంలో పెద్ద కుల్లాయప్ప జూనియర్ లైన్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు.ఇది ప్రభుత్వ నియంత్రిత సంస్థలో బాధ్యతాయుతమైన, నిర్ణీత వేతనం పొందే పదవి. ఇంతవరకు బానే ఉన్నా, ఆయన కుటుంబం మాత్రం పేదరిక రేఖకు దిగువన ఉన్నట్లు చూపిస్తూ తెల్ల రేషన్ కార్డును కలిగి ఉండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులే.. కానీ కార్డు మాత్రం 'వైట్'!** కుల్లాయప్ప జూనియర్ లైన్ మెన్‌గా జీతం పొందుతుండగా, ఆయన భార్య సుభద్రమ్మ బోయవాండ్లపల్లెలో అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్నారు. భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ సేవల్లో ఉంటూ నెలకు గౌరవప్రదమైన ఆదాయం పొందుతున్నప్పటికీ, తెల్లరేషన్ కార్డు ద్వారా లబ్ధి పొందడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**నిబంధనలు ఏం చెప్తున్నాయి?**ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. తెల్ల రేషన్ కార్డు పొందాలంటేకుటుంబ సభ్యుల్లో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి లేదా పెన్షనర్ అయి ఉండకూడదు.వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.5 లక్షలు, పట్టణాల్లో రూ. 2 లక్షల లోపు ఉండాలి.

**నాలుగు చక్రాల వాహనం ఉండకూడదు.** ఈ నిబంధనలన్నీ తెలిసినప్పటికీ, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారు కార్డును వదులుకోకపోవడం గమనార్హం.

**తనిఖీలు ఏవి? పర్యవేక్షణ ఏది?** "నిజమైన పేదలకు చిన్న కారణాలతో రేషన్ కార్డులు రాక ఇబ్బంది పడుతుంటే, వేలల్లో జీతాలు తీసుకునే ఉద్యోగుల కుటుంబాలకు కార్డులు ఉండటం దారుణం" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్థాయిలో అధికారులు తనిఖీలు చేస్తున్నామని చెబుతున్నా, ఇలాంటి అక్రమాలు వెలుగులోకి రావడం అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఎత్తిచూపుతోంది. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, పేదల హక్కులను హరిస్తున్న ఇటువంటి వారిపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, అనర్హమైన కార్డులను తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# డోన్ పట్టణంలో 'చాళుక్య గ్రాండ్' హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





**నంది పత్రిక -డోన్** డోన్ పట్టణ అభివృద్ధిలో భాగంగా స్థానిక కోర్ట్ రోడ్డులో నూతనంగా నిర్మించిన 'చాళుక్య గ్రాండ్' హోటల్‌ను డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి గారు గురువారం ఘనంగా ప్రారంభించారు. హోటల్ యజమాన్యం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన, రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు.

**అభివృద్ధికి చిహ్నం: ఎమ్మెల్యే కోట్ల** ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. డోన్ పట్టణం వేగంగా విస్తరిస్తోందని, ఇలాంటి తరుణంలో ఆధునిక వసతులతో కూడిన హోటళ్లు అందుబాటులోకి రావడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ హోటల్ ఏర్పాటుకు చొరవ తీసుకున్న యజమానులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**ప్రసంగంలోని ముఖ్యాంశాలు:** స్థానిక అభివృద్ధి: పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలు పెరగడం వల్ల స్థానికులకు, ప్రయాణికులకు మెరుగైన వసతి లభిస్తుంది. ఉపాధి అవకాశాలు: వ్యాపార రంగంలో ఇలాంటి కొత్త పెట్టుబడులు రావడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. **పట్టణ ప్రతిష్ట:** నాణ్యమైన సేవలు అందించడం ద్వారా డోన్ పట్టణ గౌరవం మరింత పెరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హోటల్ యాజమాన్యం, స్థానిక నాయకులు, వ్యాపార ప్రముఖులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డోన్‌లో ఘనంగా మాలిక్ బాబా ఆరాధన మహోత్సవాలు

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన గౌతమ్ కుమార్ రెడ్డి



**నంది పత్రిక డోన్** డోన్ పట్టణంలో వెలసిన శ్రీ రామ చంద్ర మాలిక్ బాబా వారి 36వ ఆరాధన మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలకు తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**భక్తిశ్రద్ధలతో దర్శనం** కార్యక్రమంలో భాగంగా గౌతమ్ కుమార్ రెడ్డి ముందుగా మాలిక్ బాబా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. బాబా ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

**ఉత్సాహంగా బండలాగుడు పోటీలు** అనంతరం బాబా వారి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఎడ్ల బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ: తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన ఇటువంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం అభినంద˜నీయమని కొనియాడారు. రైతు బిడ్డలు తమ పశుసంపదను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఇటువంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం గర్వకారణమన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనులకు ఉచితంగా ఆధార్ కార్డులు ఇప్పించాలి :సిపిఎం



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలో గుండెలలో జీవనం సాగిస్తున్న చెంచులకు ఆధార్ కార్డు లేక ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఐటీడీఏ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి చెంచులకు ఉచితంగా ఆధార్ కార్డులు ఇప్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసు రత్నం మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. గురువారం కొత్త పల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ గిరిజనులకు ఆధార్ కార్డు లేక పథకాలకు దూరం అవుతున్నారు. ఆధార్ కార్డుల కొరకు ఆధార్ నమోదు కేంద్రాల వద్దకు గిరిజనులకు వెళితే అక్కడ ప్రభుత్వం వసూలు చేసే రుసుము చెల్లించలేక గిరిజనులు ఆధార్ నమోదు కేంద్రాల వైపు వెళ్లడం లేదని ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల రేషన్ కార్డులు పెన్షన్లు అంగన్వాడీ సేవలకు చెంచు గిరిజనులు దూరం అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు స్థానికంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు సొంత ఖర్చులతో కొంత మంది గిరిజనుల పిల్లలకు ఆధార్ కార్డులు ఇప్పించాల్సిన పరిస్థితి వచ్చింది గిరి జనుల సంక్షేమం కొరకు పని చేయాల్సిన ఐటీడీఏ అధికారులు చెంచుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు చెంచు గిరిజనులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాల్సి ఉం డగా కొన్ని కుటుంబాలకు జనరల్ రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారని ఐదు కేజీల బియ్యంతో కుటుంబం గడవక తిండి కొరకు బజారులో అడుక్కు తినాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు ఇప్ప టికైనా గిరిజనులందరికి ఆధార్ కార్డులు పెన్షన్లు అంత్యోదయ కార్డులు లతోపాటు సంక్షేమ పథ కాలు అందరికీ అందించేవిధంగా ఐటి డి ఎఅధికారులు చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం పదవీకాలం పూర్తికావస్తున్న తరుణంలో, ఇచ్చిన హామీల అమలుకు రాబోయే బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీల అమలుకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లోనైనా చిత్తశుద్ధి చూపాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటి అమలును పూర్తిగా పక్కన పెట్టిందని కేటీఆర్ తన లేఖలో విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 95 శాతం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. గత రెండు బడ్జెట్లలోనూ హామీల అమలుకు అవసరమైన కేటాయింపులు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో 2026-27 బడ్జెట్‌లో అయినా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువత, రైతుల కోసం ఇచ్చిన హామీల మేరకు భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓపిక నశిస్తోందని, వారిని ఇకపై వేచి చూసేలా చేయవద్దని సూచించారు. కేవలం గ్యారెంటీలే కాకుండా, ఎన్నికలకు ముందు వివిధ డిక్లరేషన్ల రూపంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఇచ్చిన వాగ్దానాలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కేటీఆర్ కోరారు. గత రెండేళ్లుగా ఆయా వర్గాలకు చెల్లించాల్సిన నిధులు, బకాయిలను ఈ బడ్జెట్‌లో చేర్చి వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు.

నంది

శుక్రవారం 20 - 02 -2026

# గడువు తీరాక అనధికార నిర్మాణాలపై చర్యలు



**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**అక్రమ కట్టడాలపై రెడ్ పెయింటింగ్‌తో మార్క్**

**మిగిలిన 11 వేల నోటీసులు వెంటనే జారీ చేయండి**

**క్షేత్రస్థాయిలో స్వయంగా అకస్మిక తనిఖీలు చేస్తాం**

**ఒత్తిడులకు గురయ్యి తప్పులు చేయొద్దు**

కర్నూలు నంది పత్రిక.... నగర పరిధిలో అక్రమ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలపై లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్‌యస్), బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ (బిపియస్) ల గడువు తీరిన తర్వాత తీసుకునే చర్యలను సంబంధిత వ్యక్తులకు స్పష్టంగా వివరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందికి సూచించారు. స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సచివాలయాల వారీగా పథకాల దరఖాస్తులు, వాటి స్థితి, నోటీసుల జారీ, తదితర ప్రక్రియల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. పేద, మధ్య తరగతుల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సమర్థవంతంగా అమలు చేసే క్రమంలో ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గి తప్పులు చేయరాదని స్పష్టం చేశారు. విధుల్లో తాను ఎప్పుడూ తప్పు చేయనని, చేయమని కూడా చెప్పనని, అదే విధంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. ఒత్తిడులకు లోనై పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిపియస్ పథకం గడువు వచ్చే నెల 11తో ముగుస్తుందని, 20 వేల అనధికార నిర్మాణాలను గుర్తించగా ఇప్పటివరకు కేవలం 9 వేల నోటీసులే జారీ చేయడం సరైంది కాదని అసహనం వ్యక్తం చేశారు.

వెంటనే మిగిలిన 11 వేల నోటీసులు జారీ చేయాలని, గుర్తించిన అనధికార నిర్మాణాలపై రెడ్ పెయింట్‌తో "బిపియస్-2025" అని స్పష్టంగా గుర్తులు వేయాలని ఆదేశించారు. ఇకపై తాను క్షేత్రస్థాయిలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా నోటీసులు జారీ చేయకపోతే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లపై బాధ్యులు చేసి చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఎల్ఆర్‌యస్‌కు సంబంధించి 2,501 దరఖాస్తుల ద్వారా రూ.11.84 కోట్లు, బిపియస్‌కు సంబంధించి 912 దరఖాస్తుల ద్వారా రూ.1.92 కోట్ల నిధులు నగరపాలకకు జమ అయ్యాయని తెలిపారు. అయితే నగర పరిధిలో దాదాపు 360కు పైగా అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వాటిలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు సమకూర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. నగర ప్రజలు అనధికార లేఅవుట్లు, నిర్మాణాల క్రమబద్ధీకరణ అవసరాన్ని గ్రహించి చట్టబద్ధత పొందేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జీ సిటీ ప్లానర్ వై.వెంకటరమణ, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జిఏమ్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ , రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం







**-డ్రగ్స్ పై ఫిర్యాదు చేయుటకు 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయండి**

**-పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి**

నంద్యాల బ్యూరో. ఫిబ్రవరి 19 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అర్జిఏమ్ ఇంజనీరింగ్ కళాశాల నందు డ్రగ్స్ వాడకం వలన కలిగే అనర్థాలు,సైబర్ క్రైమ్, ర్యాగింగ్ మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డ్రగ్స్ వాడడం వలన కలిగే అనర్థాలు ఈ అవగాహన కార్యక్రమం నందు ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ ప్రధానంగా నేరుగా మెదడుపైన, కేంద్ర నాడీ వ్యవస్థపైన ప్రభావం చూపుతాయి. ఇది డ్రగ్స్ వల్ల తలెత్తే తక్షణ దుష్ప్రభావం. వీటిని వాడుతుండే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దారుణమైన దుష్ప్రభావాలు చూపుతాయి. చివరకు అకాల మరణాలకు కారణమవుతాయి. ఎవరికైనా డ్రగ్స్ గురించిన సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని మీ వివరాలు గొప్పంగా ఉంచుతామన్నారు.

1.రోగనిరోధక వ్యవస్థ బాగా దెబ్బతింటుంది.
2.జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బతిని, శరీరం శుష్కించిపోతుంది.
3.లివర్పై విపరీతమైన ఒత్తిడి ఏర్పడి, చివరకు అది పూర్తిగా పనిచేయని స్థితి ఏర్పడుతుంది. 4.ఊపిరితిత్తుల పనితీరు మందగిస్తుంది. 5.గుండె వేగంలో అవాంఛనీయమైన మార్పులు తలెత్తుతాయి. 6.రక్తనాళాలు కుంచించుకుపోయి, రక్తప్రసరణకు ఆటంకాలు ఏర్పడతాయి అని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదం వల్లనే జరుగుతున్నాయని, కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని తెలియజేయడం జరిగింది. సైబర్ క్రైమ్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణకు స్వీయ అప్రమత్తతే ముఖ్యమని తెలియజేశారు. ఎవరైనా సైబర్ క్రైమ్ నేరగాళ్ల మాయలో పడి మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లావాదేవీలు చేసే క్రమంలో టెక్నాలజీని వాడుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని అత్యాశకు వెళ్లి సైబర్ క్రైమ్ నేరగాళ్ల మాయలో పడవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఇన్స్పెక్టర్ తో పాణ్యం సబ్ ఇన్స్పెక్టర్ కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రాష్ట్రీయ బాల స్వస్తిక్ కార్యక్రమంతో విద్యార్థులకు వైద్య అవగాహన

**మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మెడికల్ ఆఫీసర్**



బద్వేల్ ఫిబ్రవరి 19 (నంది పత్రిక ):బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్ర నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సురేంద్ర నగర్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్తిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి బుధవారం పాఠశాలలో ఐరన్‌ఫోలిక్ యాసిడ్ మాత్రలు విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా మింగించి రక్తహీనతను నివారించాలని ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ సంక్రమణ, అసంక్రమణ వ్యాధులపై పిల్లలు జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించామని తెలిపారు. కోటవీధి హెల్త్ అసిస్టెంట్ సొద్దల శ్రీరామయ్య మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులతో పాటు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు మెదడు వాపు వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వినియోగించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై. శ్రీనివాసులు మధ్యాహ్న భోజన పథకం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధన్ రావు, ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, రూత్ హెప్సిబా తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**నిర్మాణ పనుల్లో వేగం పెంచండి: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**




నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 19(నంది పత్రిక):- జిల్లాలో నిర్దేశించిన గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తిచేసేలా కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మున్సిపల్ కమిషనర్లు, డీఎల్‌డివోలు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉగాది నాటికి 10,178 గృహాలను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లక్ష్య సాధనలో భాగంగా వారపు లక్ష్యాలను నిర్దేశించుకుని సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం 374 గృహాలు పూర్తయ్యాయని తెలిపారు. బేస్‌మెంట్, లెంటల్, రూఫ్ లెవెల్‌లలో ఉన్న గృహాలన్నింటినీ ఉగాది నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 కింద మంజూరైన 2,348 గృహాలలో 584 గృహాలకు గ్రౌండింగ్ పూర్తయ్యిందని, మిగిలిన 1,630 గృహాలకు ఫిబ్రవరి నెలాఖరులోగా శాతం వంద గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. చెంచు కాలనీల్లో పియం జన్మన్ పథకం కింద మంజూరైన 556 గృహాలలో 302 గృహాలు గ్రౌండింగ్ అయ్యాయని, మిగిలిన 254 గృహాలకు కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి మంజూరైన 26,609 యూనిట్లలో 12,616 పూర్తి కాగా, బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న 3,409 యూనిట్లను వేగవంతం చేయాలని, ఇంకా ప్రారంభం కాని 8,679 యూనిట్లకు గ్రౌండింగ్ చేపట్టి మార్చి 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద మంజూరైన 12,715 గృహాలలో 8,112 పూర్తయ్యాయని, మిగిలిన 4,603 గృహాలకు సంబంధించిన ఖాతా వివరాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పేదల గృహ నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అధికారి బాధ్యతగా తీసుకుని సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట కొరకు భూమి పూజ కార్యక్రమము

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ**



కర్నూలు నంది పత్రిక..... ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హిందూ సామ్రాట్ సనాతన సేవా సమితి ఆధ్వర్యంలో శివాజీ సర్కిల్ నందు శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట కొరకు భూమి పూజ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ , బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్ , విశ్వహిందూ పరిషత్తు జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి , క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి , 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర గ, మరియు విశ్వహిందూ పరిషత్ సేవా సమితి సభ్యులు, తదితరులు, పాల్గొని ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.



# ఘనంగా శ్రీ వెంకటేశ్వర (మల్టీకార్) ఆటోమొబైల్ 15వార్షికోత్సవ వేడుకలు..

**నమ్మకానికి ప్రతిరూపం శ్రీ వెంకటేశ్వర(మల్టీకార్)ఆటోమొబైల్..**

**తక్కువ సమయంలో ఎక్కువ ప్రశంసలు పొందిన గ్యారేజ్.**







నెల్లూరు ఫిబ్రవరి 19నంది పత్రిక :నమ్మకం.. నిబద్ధత.. నాణ్యత.. ఈ మూడు ప్రామాణికలను ధ్యేయంగా పరిగణలోకి తీసుకోని గ్యారేజ్ మొదలుపెట్టిన దగ్గరనుండి అతి తక్కువ కాలంలో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా నెంబర్ 1 అనే బ్రాండ్ ను సొంతం చేసుకొని నాటి నుండి నేటివరకు కస్టమర్ ల యొక్క మన్ననలను పొందుతూ నాటికీ 14వసంతాలు పూర్తి చేసుకొని 15వ వసంతంలోకి అడుగు వేస్తున్న నాణ్యతతో కూడిన కార్ గ్యారేజ్ సేవలను అందిస్తుంది శ్రీ వెంకటేశ్వర(మల్టీకార్)ఆటోమొబైల్.నెల్లూరు అయ్యప్ప గుడి సమీపంలో గల ఉడ్ కంప్లెక్స్ వద్ద గల శ్రీ వెంకటేశ్వర (మల్టీకార్)ఆటోమొబైల్స్ కార్ గ్యారేజ్ జిల్లా వ్యాప్తంగా ఎంతోమంది కార్ యొక్క యజమానుల యొక్క ప్రశంసలను పొందుతూ 14 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా 15వసంతం లోకి అడుగేడుతున్న ఉచితంగా కార్ వాష్, ఏసీ సర్వీస్ మరియు జనరల్ సర్వీస్ తమయొక్క కస్టమర్లకు ఉచితంగా అందించడం జరిగిందని జనరల్ మేనేజర్ గానుగ ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ నందు పనిచేయుచున్న వర్కర్లు మరియు స్టాఫ్ అందరితో కలిసి 15వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎగ్గోను ఆదినారాయణ రెడ్డి,కందల రవి రెడ్డిమరియు కార్మికులు,ఇన్సూరెన్స్ మేనేజర్ లు,ఇన్సూరెన్స్ సర్వేయర్,ఇన్సూరెన్స్ ఏజెంట్ లు యునైటెడ్ పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్ లో మెరిసిన బీసి గురుకుల ఎంజేపీ విద్యార్థులు

**అభినందనలు తెలిపిన ప్రిన్సిపాల్ బి. స్రవంతి**



పటాన్ చెరు,ఫిబ్రవరి 19 పటాన్ చెరు మండలంలోని చిన్న కంచర్లలో ఉన్నా బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ కు దీటుగా జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించారు. జేఈఈ మెయిన్స్ లో ఎచ్.సాయి ప్రణీత్,( 80.95%) జె. దేనిష్ కార్తీక్,(79.42%)డి. కార్తీక్ (76.66% )2026 జేఈఈ మెయిన్స్ లో మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ఎంజేపీ గురుకుల ప్రిన్సిపాల్ బి. స్రవంతి, మాట్లాడుతూ.. కార్పొరేట్ కాలేజీలకు దీటుగా నిష్ణాతులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన జరుగుతుందని విద్యార్థుల నిరంతర శ్రమ వల్ల ఇది సాధ్యమైంది అని తెలిపారు. విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే సంవత్సరంలో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. విద్యార్థులకు ఎల్లప్పుడు పుస్తకాలు, విద్యా పరంగా ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఏటీపీ రేఖాలక్ష్మి, అధ్యాపక బృందంతో కలిసి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో వేడుకగా 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్'

'సిటీ ఆఫ్ డెస్టినీ' విశాఖపట్నం సాగర తీరం గురువారం సాయంత్రం అద్భుత ప్రదర్శనలకు వేదికైంది. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (×ఫ్=), మిలన్ 2026 వేడుకల్లో భాగంగా ఆర్కే బీచ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ నగర పరేడ్ కన్నుల పండువగా సాగింది. భారత నావికాదళ శక్తి సామర్థ్యాలు, వివిధ దేశాల సాంస్కృతిక వైభవానికి ఈ పరేడ్ దర్పణం పట్టింది. ఈ భారీ పరేడ్‌లో భాగంగా తొలుత భారత నావికాదళ విమానాలు, హెలికాప్టర్లు గగనతలంలో అబ్బురపరిచే విన్యాసాలు చేశాయి. అనంతరం భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్), కోస్ట్ గార్డ్ కంటింజెంట్లు కవాతు నిర్వహించాయి.

# ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో ప్రజల సంతృప్తి పెంపుపై ప్రత్యేక దృష్టి

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, ఐగాట్ కర్మయోగి, డాక్యుమెంటేషన్ అప్లోడ్‌పై కలెక్టర్ జిల్లా కలెక్టర్ సమీక్ష




**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 19(నంది పత్రిక):-** ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా అధికారులు సమగ్రంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ పర్సెప్షన్, స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, డాక్యుమెంటేషన్ అప్లోడ్, ఐగాట్ కర్మయోగి, అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ శాఖలకు కేటాయించిన పారామీటర్లలో ప్రజల సంతృప్తి శాతం తక్కువగా ఉన్న అంశాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని, అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత పాటిస్తూ సమయానికి నాణ్యమైన భోజనం, త్రాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి పారామీటర్‌కు ప్రభుత్వం మార్కులు కేటాయించిన నేపథ్యంలో ఏ అంశంలోనూ నిర్లక్ష్యం చేయకుండా నిరంతర పర్యవేక్షణ ద్వారా అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. జిల్లాలోని 12 బీసీ సంక్షేమ వసతి గృహాలు, 9 సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో కేటాయించిన 15 పారామీటర్లలో మెరుగుదల తీసుకువస్తే విద్యార్థుల్లో గణనీయమైన మార్పు కనిపిస్తుందని తెలిపారు. వసతిగృహాల్లో మెరుగైన వసతులతో పాటు విద్యార్థులకు సమయానికి వేడి భోజనం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలు, 35 ప్రభుత్వ ఆసుపత్రులు, 28 పాఠశాలలు, 41 రేషన్ దుకాణాలు, 13 బస్ స్టేషన్లలో ప్రజల సంతృప్తి తక్కువగా ఉన్నట్లు నివేదికలు వెల్లడించినందున సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

### స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్రపై ప్రత్యేక దృష్టి

స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల "జీరో లిట్టర్ గవర్నెన్స్" పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కార్యాలయంలో 2026 సంవత్సరానికి సంబంధించి మాసానుసార నినాదాలను బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణాల్లో కంపోస్ట్ పిట్లు త్రవ్వడం, డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయడం, వ్యర్థాలను వినియోగదాయక వస్తువులుగా మార్చే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆత్మకూరు, బనగానపల్లె, నంద్యాల బస్ స్టేషన్ల నిర్వహణ సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ ఇచ్చి, ఈ-హెల్త్ సేవలపై దృష్టి సారించాలని సూచించారు. రైతు బజార్లలో పరిశుభ్రత పాటిస్తూ కంపోస్ట్ పిట్లు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీల్లో గుంతల రహిత రహదారులు ఉండేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. ఈనెల 21వ తేదీన స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఐగాట్ కర్మయోగి కోర్సులు, ఈ-డాక్యుమెంటేషన్ అప్ లోడ్ పై చర్యలు తీసుకోండి. ఐగాట్ కర్మయోగి ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉన్న కోర్సులను ప్రతి ఉద్యోగి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సిఎఫ్ఎంఎస్ ఐడి కలిగిన ప్రతి ఉద్యోగి కనీసం 40 కోర్సులు పూర్తి చేయాలని, లేకపోతే వార్షిక ఇంక్రిమెంట్లను నిలిపివేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. ఈపిటిఎస్‌కు సంబంధించిన ప్రతి దస్త్రాన్ని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల్లో కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లలో పురోగతి సాధించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం డోన్ ఎమ్మెల్యే కోట్ల



**నంది పత్రిక-డోన్** ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. మొత్తం రూ. 15,84,215/- (పదిహేను లక్షల ఎనభై నాలుగు వేల రెండు వందల పదిహేను రూపాయల) విలువైన చెక్కులను బాధితుల కుటుంబ సభ్యులకు ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్రభుత్వ అత్యవసర ఆరోగ్య సమస్యల కారణంగా వైద్య ఖర్చుల కోసం అప్పులపాలవుతున్న పేద కుటుంబాలను ఆదుకోవడమే ఈ నిధి ప్రధాన ఉద్దేశ్యం. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన పౌరుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం మరియు సర్వతోముఖాభివృద్ధే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, దస్తగిరి, మత్తు బాబా సాహెబ్, పాల్గొన్నారు.




# అన్నదాత సుఖీభవ పథకం క్రింద ఒకే సారి కౌలు రైతుల అకౌంట్ లో రూ. 20 వేలు జమ చేయాలి.







**దేవాదాయ భూములు కౌలుకు సాగు చేస్తున్న రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలి.**

**భూ యజమాని తీసుకున్న అప్పుతో సంభందం లేకుండా కౌలు రైతులకే పంట రుణాలు ఇవ్వాలి.**

**రైతుల కౌలు రైతులపై ఉన్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలి.**

**ప్రభుత్వం రైతు కౌలు రైతుల ఆత్మ హత్యలను నివారించాలి.**

**బేతంచెర్ల ఫిబ్రవరి 19 ( నందిపత్రిక ).** ఎపి. కౌలు రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో, ఈ నెల 23,24 తేదీలలో జిల్లా కలెక్టరెట్ వద్ద జరిగే 30 గంటల దీక్షలలో పాల్గొని జయప్రదం చేయండని, ఎపి.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు రైతు, కౌలు రైతులకు పిలుపునిచ్చారు. బేతంచెర్ల పట్టణంలో గల సీఐటీయు కార్యాలయంలో గురువారం ఎపి.రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటి అధ్యక్ష కార్య దర్శులు సిహెచ్. మద్దిలేటీ స్వామి, పి. రామమోహన్, రైతుల, కౌలు రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో ప్రతి ఏటా సాగు ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు.మన జిల్లాలో ఎక్కువ శాతం మంది కౌలు రైతులు పంటలు సాగుచేస్తున్నారు. సొంత భూమి లేకున్నా, కౌలుకు తీసుకున్న భూమిని, వ్యవసాయం చేసే కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్న దాత సుఖీభవ పథకంలో సాగు ఖర్చులకు 20 వేల రూపాయలు సహాయాన్ని అందిస్తామని ఎన్నికల సందర్భంగా ప్రకటించింది కానీ, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం 20 వేల రూపాయలతో పాటు,ప్రభుత్వ పథకాలు ఏవియూ అందటం లేదు.ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టితో రైతులు, కౌలు రైతులు బాగా నష్ట పోతున్నారు. అప్పుల పాలవుతున్నారు. ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. అయినా ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకొనుట లేదు. ఎన్నికల వేళ మా ప్రభుత్వం- రైతు ప్రభుత్వం- రైతు సంక్షేమమే- మా ప్రభుత్వ లక్ష్యం అని రైతులను నమ్మిస్తారు.ఓట్లు వేయించు కుంటారు అధికారం చే జిక్కించుకున్న తర్వాత రైతుల కు ఇచ్చిన మాట మరుస్తారు అన్నారు. కౌలు రైతుల చట్టంలో మార్పులు చేసి, భూ యజమాని అనుమతితో కౌలు కార్డు ఇవ్వడం కాకుండా,అధికారులు పరిశీలించి, ప్రతి కౌలు రైతుకు కౌలు కార్డులు ఇవ్వాలి.కౌలు రైతుకు పెట్టుబడి సాయంతో పాటు, పంట నష్ట పరిహారం, పంటల భీమా పరిహారం ఇవ్వాలని, 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు ఇవ్వాలని, రైతు, కౌలు రైతుల పై ఉన్న అన్ని రకాల అప్పులను రద్దు చేసి,వారిని ఆదుకోవాలని తెలిపారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించి దాదాపు 2 సంవత్సరాలు గడిచినా కూడా, రైతు కౌలు రైతులకు ప్రకటించిన హామీలు అమలు చేయ లేనందు వల్ల, ఈ నెల 23-24 తేదీలలో కలెక్టరెట్ వద్ద జరిగే 30 గంటల నిరవధిక దీక్షలో కౌలు రైతు లందరూ పాల్గొని, కౌలు రైతుల డిమాండ్లను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆంగ్లభాషలో నైపుణ్యం సాధించాలి.




**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 19 ( నంది పత్రిక )** విద్యార్థులు ఆంగ్లభాషపై నైపుణ్యం సాధించాలని శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మెన్ సుధాకర్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణం సంజీవ్ నగర్ లో శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల నందు గురువారం స్పెల్ బజ్ ఇంటర్ స్కూల్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు శ్రీ సంకల్ప్ , శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ బ్రాంచ్ ల విద్యార్థులను గ్రూపులుగా విభజించి ఆంగ్ల భాషలో నైపుణ్యం పెంపొందించే విధంగా ఆంగ్లభాషా ఉచ్చారణ మరియు ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా వివిధ పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ పోటీ నందు విద్యార్థులు చురుకుగా పాల్గొని ఆంగ్ల భాషపై తమకున్న చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీ సంకల్ప్ , శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సుధాకర్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషా ప్రభావం ఎక్కువగా ఉందని, విద్యార్థి దశలోనే విద్యార్థులకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆంగ్ల భాష పై ఇష్టాన్ని పెంచుకోవడమే గాక భవిష్య జీవితంలో వారు ఉన్నత శిఖరాలను అధిరోహించటానికి ఉపకరిస్తుందని తెలియజేశారు. ఈ పోటీ నందు పాల్గొని విజేతలైన విద్యార్థులకు గ్రూపుల వారీగా ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది.




# శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 19 ( నంది పత్రిక )**నంద్యాలలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో శివాజీ జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.వి. సుబ్బయ్య ముఖ్య అతిథిగా విచ్చేయగా, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ముందుగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు శివాజీ జీవిత విశేషాలపై ప్రసంగించారు. ప్రిన్సిపాల్ కె.వి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ 17వ శతాబ్దంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన శివాజీ మహారాజ్ అద్భుతమైన పరిపాలనాదక్షుడని కొనియాడారు. 1674లో రాయగఢ్‌లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ఆయన, మహిళల పట్ల అపారమైన గౌరవం కలిగి ఉండేవారని తెలిపారు. నేటి తరం ఆయన ధైర్యాన్ని, నమ్మకాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎం. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ స్వయం పరిపాలనను (స్వరాజ్యం) ఆకాంక్షించారని వివరించారు. సమర్థవంతమైన పాలన కోసం ఆయన 'అష్టప్రధాన్' (ఎనిమిది మంది మంత్రుల మండలి) విధానాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. మత సామరస్యం మరియు మహిళా హక్కుల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. శ్రావణి కుమారి గారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ గొప్ప వ్యక్తిత్వం వెనుక ఆయన తల్లి జీజాబాయి పెంపకం ఉందని, ఆమె నేర్పిన సంస్కారమే ఆయన్ని గొప్ప నాయకుడిగా తీర్చిదిద్దిందని తెలిపారు. ఆయన ఆశయాలను అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. 1680లో రాయగఢ్ కోటలో ఆయన తుదిశ్వాస విడిచారని, కానీ ఆయన కీర్తి అజరామరమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ చూపిన స్ఫూర్తితో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.




# ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్ల ప్రదానం

**నంది పత్రిక -ప్యాపిలి** ప్యాపిలి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక శిబిరం సర్టిఫికెట్లను గురువారం ఘనంగా పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన పాటి చేతుల మీదుగా విద్యార్థులు ఈ ధృవీకరణ పత్రాలను అందుకున్నారు.

**సేవా దృక్పథం విద్యార్థికి ఆభరణం: ప్రిన్సిపాల్** ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ.. గత ఏడాది డిసెంబర్ 21 నుండి 27 వరకు వెంగాళాంపల్లి గ్రామంలో నిర్వహించిన వారం రోజుల ప్రత్యేక శిబిరం విజయవంతమైందని పేర్కొన్నారు. గ్రామస్తుల స్పందన: శిబిరం నిర్వహించిన సమయంలో వాలంటీర్లు చేసిన సేవా కార్యక్రమాలకు వెంగాళాంపల్లి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించిందని కొనియాడారు. ఉజ్వల భవిష్యత్తు: సామాజిక సేవలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు క్రమశిక్షణ, సేవాభావం అలవడతాయని, ఈ సర్టిఫికెట్లు వారి ఉన్నత చదువులకు మరియు భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. **అభినందనలు:** క్రమశిక్షణతో క్యాంప్‌ను పూర్తి చేసిన వాలంటీర్లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.పాల్గొన్న ముఖ్యులు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన పాటితో పాటు అధ్యాపక బృందం సభ్యులు వెంకటరమణ, ఓబులేసు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, ముస్తాక్, వన్నూర్, మంజునాథ్, సురేష్ మరియు పెద్ద సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# బండి ఆత్మకూరులో అటల్ కమ్యూనిటీ రీచ్ ప్రోగ్రాం





**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 19:** బండి ఆత్మకూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అటల్ కమ్యూనిటీ అవుట్ రీచ్ కమ్యూనిటీ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము పాఠశాల అటల్ సైన్స్ ల్యాబ్ ఇన్చార్ జి అనిత ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూర్జహాన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 10 ప్రాజెక్టులు 50 మంది విద్యార్థులు మూడు రోజులుగా ఇద్దరు మెంటర్స్ కలిసి విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ప్రస్తుత జనరేషన్లో విద్యార్థులు కొత్త ప్రదర్శనలు చేసి నూతన ఒరవడిని సృష్టించి పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి మంచిపేరు తీసుకోవాలని రావాలని సూచించారు. అటల్ సైన్స్ ప్రదర్శన కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా జూనియర్ కాలేజీ లెక్చరర్ శ్యామల, ఆదర్శ పాఠశాల టీచర్ శేషు ప్రదర్శనలను ఎంపిక చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమెంటోలను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యశోద,సైన్సు ఉపాధ్యాయులు జైనాబి, అటల్ టింకరింగ్ మెంటర్స్ ఫయాజుద్దీన్ రఫీ,హసీనా,సలీం, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పాత్రికేయుడు మాదాల శ్రీనివాసులు అకాల మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటు

### జర్నలిస్ట్ నాగేంద్ర





**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 19 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా,ప్రజాశక్తి సంస్థలో సుధీర్ఘ కాలంగా పాత్రికేయుడుగా విధులు నిర్వ హిస్తున్న మాదాల శ్రీనివాసులు అకా ల మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లో టు అని జర్నలిస్ట్ నాగేంద్ర ఆవేదన చెందారు. గురువారం నంద్యాల పట్టణంలో నిశాంత్ భవనంలో జర్నలిస్ట్ ఆధ్వర్యంలో మాదాల శ్రీ నివాసులుకు సంతాప కార్యక్రమంఏర్పాటుచేశారు.కార్యక్రమానికి ముందుగా మాదాల శ్రీనివాసులు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాగేంద్ర మాట్లాడుతూ మాదాల శ్రీనివాసులు ప్ర జాశక్తి సంస్థలో 1992 నుండి పాత్రికే యుడు విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పా రు.తోటి జర్నలిస్ట్ లతో కలిసిమెలిసి జీవించేవారని అన్నారు.అలాంటి వ్యక్తి గత నెల 29వ తేదీన గుండెపోటుకు గురికావ డంతో కొంతకాలంగా నంద్యాల,హైద రా బాద్ ఆసుపత్రులలో చికిత్స తీసుకున్న కూడా కోలుకోలేక ఈ నెల 15వ తేదీన కలం కార్మికుడుగా అమరుడు అయ్యా డని పేర్కొన్నారు.ఆయన మరణవార్త స మాచారం తెలుసుకున్న కర్నూలు,నం ద్యాల జర్నలిస్ట్ సమాజం ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైనట్లు తమ సంతాపం,వారి కు టుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తె లియచేశారు.అదేవిదంగా 60ఏళ్ళు పూర్తి చేసుకున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభు త్వం ప్రత్యేక పింఛన్ పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. .ఈ సంతాప కార్యక్రమంలో రఫీ,హనుమంతరావు, వీవిడి శివరాం, నరసింహమూర్తి, మోహన్, దస్తగిరి, కటారి నాయక్, జి. పెద్దన్న తదితర విలేఖరులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు



## ‘కోవా బన్‘ వలి కి భరోసా ఇచ్చిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 19 ( నంది పత్రిక )** విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వెలుగోడు కు చెందిన ప్రముఖ ‘కోవా బన్‘ తయారీదారుడు వలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వలి స్వయంగా తయారు చేసిన కోవా బన్నును మంత్రి ఫరూక్ రుచి చూసి, దాని నాణ్యతను మరియు రుచిని ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కోవా బన్ వలి విషయంలో రేగిన వివాదం మరియు జరిగిన సంఘటనలు అత్యంత దురదృష్టకరమన్నారు . చిన్న వ్యాపారుల విషయంలో అనవసరపు దుమారం రేపడం, సోషల్ మీడియా వేదికగా వివాదాలకు దారితీయడం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య సఖ్యతకు మరియు ప్రాంతీయ ప్రయోజనాలకు ఏమాత్రం మంచిది కాదని అన్నారు. కష్టపడి పని చేసే వ్యక్తులను మరియు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకూడదని వారు ఆకాంక్షించారు. ఈ భేటీలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ సుబ్లి , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని వలికి తమ మద్దతును తెలిపారు.

## క్రైస్తవ ఆస్తులు ప్రభుత్వ పరిధిలోకి రావు

**-అక్రమాలు ప్రభుత్వ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం**

**-క్రిస్టియన్ భవన్ కు రూపాయి కూడా జగన్ ఖర్చు చేయలేదు**

**-క్రిస్టియన్ భవన్ ను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం**

**-అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి. ఫిబ్రవరి 19 . (నంది పత్రిక ):** రాష్ట్రంలో క్రైస్తవ ఆస్తులు ప్రభుత్వ పరిధిలోకి రావని, అయితే ఆక్రమణలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ప్రభుత్వ దృష్టికి తెస్తే, అమలులో ఉన్న చట్టాలమేరకు జిల్లా కలెక్టరు, ఇతర సంబంధిత అధికారులతో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు. క్రైస్తవ సంస్థల నుండి వ్యతిరేకత వచ్చిన తర్వాత క్రైస్తవ ఆస్తులపై ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఫిర్యాదులు వస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. జెరూసలేం యాత్రకు సంబంధించిన ప్రశ్నకు మంత్రి ఫరూక్ సమాధానం ఇస్తూ ఇజ్రాయిల్ లో నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల ఇక్కడి నుండి అక్కడికి యాత్రికులను పంపే పరిస్థితి ప్రస్తుతం లేదన్నారు. క్రిస్టియన్ భవన్ నిర్మాణం కోసం గత టిడిపి ప్రభుత్వ హయాంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి, రూ.20 కోట్లు నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు.2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ క్రిస్టియన్ భవన నిర్మాణం కోసం ఒక్క రూపాయి కూడా ఐదేళ్లలో ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. తానేమో క్రిస్టియన్ అని జగన్ చెప్పుకుంటాడని.. నాకైతే తెలియదు గానీ జగన్ క్రిస్టియన్ కాదేమో ననుకుంటున్నానని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరులో క్రిస్టియన్ భవన్, కడపలో హజ్ హౌస్ ల నిర్మాణం చేపడితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ వాటిని పూర్తి చేసే బాధ్యత విస్మరించాడని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. 2014-2019 లో చర్చిలకు రూ. 90 కోట్లు ఇవ్వడం జరిగిందని,అయితే 2019 -2024 లో కేవలం రూ. 4.12 కోట్లు జగన్ ఇచ్చారన్నారు. దీన్ని బట్టి క్రైస్తవుల పట్ల ఎవరికి అభిమానం ఉందో స్పష్టం అవుతుందని మంత్రి అన్నారు. మన ప్రభుత్వం- మన బాధ్యతగా భావించి క్రిస్టియన్ భవన్ నిర్మాణం పూర్తికి కట్టుబడి ఉందని, పూర్తి చేస్తామని మంత్రి ఫరూక్ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో పేర్కొన్నారు.

## లడ్డూలు- చీమలు

### శ్రీ రామకృష్ణ పరమహంస గారు చెప్పిన ఒక చిన్న సంఘటన...



కాళీమాత ఆలయంలో ఓరోజు ప్రసాదంగా ఇవ్వడానికి లడ్డూ తయారు చేస్తున్నారు. అయితే ఎక్కడి నుంచి వచ్చాయో తెలీదు..లడ్డూకి చీమలు పట్టడం మొదలైంది. లడ్డూ తయారు చేస్తున్న వారికి ఏం చేయాలో తెలీలేదు. చీమలను చంపకుండా ఎలా?“ అని ఆలోచనలో పడ్డారు. వాటిని చంపకుండా ఉండడానికి ఏం చేయాలో చెప్పమని రామకృష్ణ పరమహంసను సలహా అడిగారు. అప్పుడాయన చీమలు వస్తున్న దారిలో చక్కెర పొడి చల్లండి. వాటిని తీసుకుని చీమలు వెళ్ళిపోతాయి, ఇక ఇటు రావు అని సూచించారు. పరమహంస చెప్పినట్లే చీమలొచ్చే దారిలో చక్కెర పొడి చల్లారు. ఆ పొడిని చూడటంతోనే వాటిని నోట కరుచుకుని చీమలు కాస్సేపటికల్లా అక్కడి నుంచి వెళ్ళిపోవడం మొదలుపెట్టాయి....సమస్య కొలిక్కి వచ్చింది.... ఈ దృశ్యాన్ని చూసిన పరమహంస గారు ఇలా అన్నారు.... “మనుషులూ ఈ చీమల్లాంటివారే.

**తాము కోరుకున్న వాటిని పొందాలనుకుంటూనే** తమకు తెలియకుండానే దానిని మధ్యలోనే విడిచిపెట్టి మరొకటేదైనా దారిలో కనిపిస్తే దానితో సరిపెట్టుకుంటారు తప్ప ముందనుకున్న లక్ష్యాన్ని విడిచిపెడతారు....అని చెప్పారు. తమకు కావలసింది చక్కెర కాదు లడ్డూ పొడేనని

ఒక్క చీమా ముందుకు రాలేదు.మనం కూడా అలానే ‘భగవంతుడు సర్వస్వము’ అనుకొనే ధ్యాన సాధన మొదలు పెడతాము, మధ్యలో ఎవరో ఏదో చెపితే దాని వద్దకు వెళ్లి మన సాధన అంతా వృధా చేసుకొంటాము.. తీయగా ఉందన్న చక్కెరతో సరిపెట్టుకుని వెళ్ళిపోయాయి చీమలు. రవ్వంత చక్కెర సంతోషం చాలనుకున్నాయవి. లడ్డూ అంత పరిపూర్ణమైన సంతోషం పొందాలనుకునే వారు చాలా తక్కువ మందే అని పరమహంస చెప్పారు

సేకరణ- పి.వి.సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## వీఆర్వోలకు వర్క్ టూ రూల్ అమలు చేయాలి



**పాములపాడు ఫిబ్రవరి 19 ( నంది పత్రిక )-:** ప్రభుత్వ శాఖలలో అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో పనిచేసే విఆర్ఓ లపై అధిక పని ఒత్తిడిని తగ్గించి వర్క్ టు రూల్ అమలు చేయాలని వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడు హుస్సేన్ సాహెబ్ అన్నారు గురువారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట విఆర్వోలు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని తాసిల్దార్ సుభద్రమ్మకు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విఆర్వోల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు అంతేగాక వర్క్ టు రూల్ జనవరి 12 నుంచి అమలుకు ఒప్పందం చేసుకొని ఇంతవరకు వర్తింప చేయడం లేదని ఇది ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు పొలాల రీ సర్వేలో భాగంగా అధికారులు ఏమైనా పొరపాట్లు చేస్తే వాటికి వీఆర్వోలను బాధ్యులుగా చేయడం సరైనది కాదన్నారు విఆర్ఓ లపై అధిక పని ఒత్తిడి కారణంగా కొంతమంది వీఆర్వోలు మానసిక ఒత్తిడికి గురై రోడ్డు ప్రమాదాలకు గురికావడం ఆత్మహత్యలకు పాల్పడడం వంటి సంఘటనలు ఈమధ్య తరచు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వీఆర్వోలపై అధిక పని ఒత్తిడిని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు ఇటీవల మృతి చెందిన కొంతమంది వీఆర్వోల మృతికి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వీఆర్వోల న్యాయపరమైన సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యమ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విఆర్వోలు శివన్న మూర్తుజావలి మహబూబ్ బాషా శ్రీనివాసులు మద్దిలేటి పురందరుడు మక్బుల్ భాష పాల్గొన్నారు

## ఎముకలు,కీళ్ల ఉచిత ఓ.పి. వైద్య సేవలు ప్రారంభం

**-ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

**-రంజాన్ మాసం పురస్కరించుకుని ప్రముఖ ఎముకలు,కీళ్ల నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ వైద్య సేవలు అందిస్తారు**

**-ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి: డాక్టర్ మహమ్మద్ రఫీ**




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 . (నంది పత్రిక ):** ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని గురువారం నుండి వచ్చే నెల రంజాన్ పండుగ వరకు నెలరోజులపాటు స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న జి.ఎస్.ఆర్. ఆసుపత్రిలో ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న ఉచిత ఓపి వైద్య సేవల కార్యక్రమం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస రావు, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఆరీఫా బాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ శ్రీనివాస రావు,డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మహమ్మద్ రఫీ ఉచిత ఓపి వైద్య సేవలు నెలరోజులపాటు అందించడం ప్రశంసనీయమన్నారు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు.నంద్యాల ఐఎంఏ వైద్యులు ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజలకు విద్యార్థులకు,వైద్య అవగాహన సదస్సులు తరచూ నిర్వహిస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు.

## విఆర్వోలపై అధిక పని ఒత్తిడి తగ్గించాలి.

### విఆర్వోలు రఫీ, రమేష్ చౌదరి.

**బేతంచెర్ల ఫిబ్రవరి19( నందిపత్రిక ).** బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బేతంచెర్ల మండల విఆర్వోలు నల్ల బ్యాడ్జీలు ధరించి వీఆర్వోలకు పని భారం తగ్గించాలని గురువారం మండల తహసిల్దార్ నాగమణి, డిప్యూటి తహసీల్దార్ మారుతీలకు మండల విఆర్వోలు వినతి పత్రాన్ని సమర్పించారు..ఈ సందర్భంగా విఆర్వోల సంఘం అధ్యక్షులు రఫీ,కార్యదర్శి రమేష్ చౌదరిలు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో కీలకమైన రెవెన్యూ శాఖలో పనిచేసే విఆర్వోలపై అధిక పని ఒత్తిడిని తగ్గించాలని, సర్వేల పేరుతో ప్రభుత్వము ఆదికంగా పని చేయిస్తుందన్నారు. ఈమధ్య విఆర్ఓ వెంకటరామయ్య అధిక పని ఒత్తిడి కారణంగా, మానసిక ఒత్తిడికి గురై, రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు. ఈమధ్య తరచు జరుగుతున్నాయని, ప్రభుత్వం విఆర్వోలపై అధిక పని ఒత్తిడిని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. శ్రీదేవి,విఆర్వోలు మద్దయ్య,మహానంది,మహేష్, రామ్ గోపాల్,మధు,మద్దిలేటిస్వామితదితర విఆర్వోలు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో వార్షిక క్రీడా సంబరాలు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) ఫిబ్రవరి 19 కుప్పం :** కుప్పం డిగ్రీ కళాశాలలో వార్షిక క్రీడా సంబరాలు గత మూడు రోజులుగా వైభవంగా బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ బి సి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా... బీసీఎన్ విద్యా సంస్థ అధినేత డాక్టర్ బి సి నాగరాజు మాట్లాడుతూ... మానసిక ఉల్లాసానికి దోహదపడే క్రీడలలో పాల్గొవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యతో పాటు క్రీడలలో కూడా ఓపెన్ డిగ్రీ కళాశాల ఖ్యాతిని విశ్వవిద్యాలయం, జోనల్ స్థాయిలో విస్తరింపజేసిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజ్ పాల్గొన్నారు. కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజు మాట్లాడుతూ... క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్ లభిస్తుందని, ఉద్యోగాలు పొందేటప్పుడు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్, విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డ్స్... రాఘవేంద్రరావు స్థానంలో తమ్మారెడ్డి భరద్వాజ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇస్తున్న గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025 జ్యూరీ కమిటీలో కీలక మార్పులు చేశారు. స్పెషల్ జ్యూరీ ఛైర్మన్ గా నిర్మాత, విశ్లేషకుడు తమ్మారెడ్డి భరద్వాజను నియమించారు. లెజెండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు స్థానంలో తమ్మారెడ్డికి

# మిన్నంటిన శివాజీ జయంతి వేడుకలు



## గుర్రంపై కత్తి పట్టి కదంతొక్కిన 'ఛత్రపతి'

**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 19: (నంది పత్రిక ):**హిందూ సామ్రాజ్య స్థాపకుడు, మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఉత్సవాలు పోరుమామిళ్ల పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలోని హిందూ బంధువులు, శివాజీ అభిమానులు ఏకమై నిర్వహించిన భారీ శోభాయాత్రతో పోరుమామిళ్ల వీధులన్నీ కేసరి వర్ణమయమయ్యాయి.

**కన్నులపండువగా శోభాయాత్ర** స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అభయాంజనేయ స్వామి గుడి వరకు సాగింది.

ఈ యాత్రలో కొండా ఫణీంద్ర రెడ్డి ఛత్రపతి శివాజీ వేషధారణలో గుర్రంపై కత్తి పట్టుకుని కదంతొక్కడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన రాజసం ఉట్టిపడేలా సాగించిన ఈ ప్రదర్శనను చూసేందుకు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దారిపొడవునా కోలాటాలు, కులుకు భజనలు మరియు భక్తిగీతాల మధ్య హిందూ బంధువుల జయజయధ్వానాలతో పట్టణం మార్మోగిపోయింది. సనాతన ధర్మ రక్షకుడు శివాజీ: శ్రీ అభినవ శంకరానంద స్వామీజీ శోభాయాత్ర అనంతరం శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ వక్త శ్రీ అభినవ శంకరానంద స్వామీజీ ప్రసంగించారు.



**ప్రసంగంలోని ముఖ్యాంశాలు:** ధర్మ రక్షణ: సనాతన భారతీయ ధర్మాన్ని, దేశాన్ని కాపాడటం కోసం శివాజీ మహారాజ్ తన ప్రాణాలను సైతం లెక్కచేయలేదని కొనియాడారు. **వ్యూహకర్త:** అద్భుతమైన యుద్ధ తంత్రాలతో మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, హిందూ సామ్రాజ్య స్థాపన చేసిన మహావీరుడు శివాజీ అని పేర్కొన్నారు.

**స్ఫూర్తిదాయకం**: నేటి యువతకు శివాజీ ఆశయాలు, ఆయన చూపిన ధైర్యం ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. విజయవంతం చేసిన కార్యకర్తలు ఈ భారీ ఉత్సవంలో గైక్వాడ్ ప్రసాద్, శివాజీ, సాయి, ఫణీరావు స్వామి మరియు ఇతర హిందుత్వ కార్యకర్తలు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. పోరుమామిళ్ల పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది హిందూ బంధువులు హాజరై ఈ జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు.

## హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 19 ( నందిపత్రిక).** భారతీయ జనతా పార్టీ బేతంచర్ల కార్యాలయం నందు హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు బిజెపి జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, మండల ఆధ్యక్షులు ఆంజనేయులు, టౌన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలోగురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నతనంలోనే ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వాన్ని, పోరాటాన్ని శత్రువులకు తలవంచని నైజాన్ని, వారి పరిపాలన దక్షితను, సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేసిన యుద్ధాలను, నేటి యువత ఆదర్శంగా తీసుకొని, దేశ ధర్మాల కోసం తమ వంతు చేయూత నివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల,టౌన్ ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణ,మెకానిక్ రమణ,టౌన్ కార్యదర్శులు టైలర్ రాముడు, ఎల్ఐసి.శీను,కిసాన్ మోర్చా జిల్లా నాయకులు శివరామిరెడ్డి ధర్మారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు అనిల్ కుమార్, రామాంజనేయులు,బిజెపి నాయకులు ఉపేంద్ర, రామాంజనేయులు కార్యకర్తలు బ్లడ్ శీను,అజయ్ ,ఎల్ఐసి సుధాకర్,సురేష్ తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జై శివాజీ,జై వీర శివాజీ అంటూ నినాదాలు చేశారు.

## కర్నూల్ వైద్య కళాశాలకు గ్రాస్ కటింగ్ మిషన్ వితరణ

**కర్నూలు నంది పత్రిక...** కర్నూల్ మెడికల్ కాలేజీ గ్రౌండ్ కు ఎంతో అవసరమైన రూ 85 వేల రూపాయల విలువైన గ్రాస్ కటింగ్ మిషన్ ను మెడికల్ కాలేజీ పూర్వ వైద్య విద్యార్థుల క్రికెట్ అసోసియేషన్ మరియు డా.మోహన్ రెడ్డి ,డా.రాజయ్య, డా. శారద లు కలిసి వితరణ చేయడం జరిగింది. కాలేజీ అందలి గ్రౌండ్ నిర్వహణకు ఎంతో అవసరమైన కటింగ్ మిషన్ ను పూర్వ విద్యార్థుల క్రికెటర్ అసోసియేషన్, ఫ్యాకల్టీ,స్పోర్ట్స్ కమిటీ వైద్యులు ముందుకు రావడం పట్ల ఏడిఎంఈ & కాలేజీ ప్రిన్సిపల్ డా.కే. చిట్టి నరసమ్మ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరాములు, పూర్వ విద్యార్థుల క్రికెటర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రవి కళాధర్ రెడ్డి, డా.రజనీకాంత్, డా.జానకిరామ్, డా.తిలక్ మహేష్, కాలేజీ స్పోర్ట్స్ కమిటీ వైస్ చైర్మన్ డా. విద్యాసాగర్, సభ్యులు డా. ప్రవీణ, డా.విజయ్ శంకర్, డా. మహేశ్వర్ రెడ్డి, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**కర్నూలు నంది పత్రిక......** వైసీపీ నాయకులు జ్వాలాపురం శ్రీకాంత్ పై బ్రహ్మణ సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బ్రహ్మణ సంఘ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు దేవాదాయ శాఖ మాజీ సలహాదారు, వైసీపీ నాయకులు జ్వాలాపురం శ్రీకాంత్ బ్రహ్మణ కార్పోరేషన్ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బ్రహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో బ్రహ్మణ కార్పోరేషన్ను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ కే దక్కిందని వారు తెలిపారు. వైసీపీ నాయకులు మొదట సంస్కారం నేర్చుకోవాలని హితవు పలికారు. శ్రీనివాస్ రావు. బ్రహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్. ప్రచార విభాగ కార్యదర్శి దుర్గం బాలాజీ రామరాజు. బ్రహ్మణ సంఘ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.





## అర్ధరాత్రి ఓట్ల మిస్టరీ ప్రజాస్వామ్యంపై అనుమానాల నీడ!

### రెండు గంటల్లో 17 లక్షల ఓట్లు ఎలా? ఈసీ గణాంకాలే మోసానికి సాక్ష్యమంటున్న మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 19 (నంది పత్రిక ):** ఆంధ్రప్రదేశ్ 2024 ఎన్నికల ఫలితాలపై సంచలన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యం కూనీ అయిందని, పోలింగ్ సరళిలో తీవ్రమైన అవకతవకలు జరిగాయని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపించారు. ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ సలహాదారు పరకాల ప్రభాకర్ "ద వైర్" వెబ్సైట్ వేదికగా బయటపెట్టిన పరిశోధనాత్మక గణాంకాలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి.

**అర్ధరాత్రి వేళ ఓట్ల వెల్లువ: సాధ్యమేనా?** ఎన్నికల సంఘం విడుదల చేసిన అధికారిక గణాంకాలను విశ్లేషిస్తే, సాయంత్రం 5 గంటల నుండి అర్ధరాత్రి 2 గంటల మధ్య పోలింగ్ అసాధారణ రీతిలో పెరిగిందని వీరు వాదిస్తున్నారు.

**సాయంత్రం 5 గంటల వరకు: 68.04% పోలింగ్ నమోదైంది.** రాత్రి 11:45 నుండి 2:00 వరకు: ఈ స్వల్ప వ్యవధిలో ఓటింగ్ శాతం భారీగా పెరిగి 81.79% కి చేరుకుంది.

అదనపు ఓట్లు: సాయంత్రం 5 గంటల తర్వాత ఏకంగా 51 నుండి 83 లక్షల ఓట్లు పడ్డాయని, అంటే ఒక్కో నియోజకవర్గంలో సగటున 29 వేలకు పైగా ఓట్లు అదనంగా చేరాయని విశ్లేషణలు చెబుతున్నాయి.

**16.5 సెకన్లలో ఒక ఓటు.. అద్భుతమా? మోసమా?** అర్ధరాత్రి తర్వాత నమోదైన 17.19 లక్షల ఓట్లపై నాగార్జున రెడ్డి సాంకేతిక ప్రశ్నలు లేవనెత్తారు. "ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం, అర్ధరాత్రి 11:45 నుండి 2:00 గంటల మధ్య 17.19 లక్షల మంది ఓటు వేశారు. అంటే ప్రతి ఓటరు కేవలం 16.5 సెకన్లలోనే తన ఓటును పూర్తి చేశాడని భావించాలి. ఒక ఓటరు బూత్‌లోకి వెళ్లి, సంతకం చేసి, వేలికి సిరా వేయించుకుని, అసెంబ్లీ మరియు లోక్‌సభకు రెండు ఓట్లు వేయడానికి ఇంత తక్కువ సమయం సరిపోతుందా?" అని ఆయన ప్రశ్నించారు. స్లిప్ రావడానికే 7 సెకన్లు పడుతుందని, రెండు ఓట్లకు కనీసం 14 సెకన్లు కేవలం యంత్రం కోసమే పడుతుందని, అలాంటప్పుడు మిగిలిన ప్రక్రియ అంతా సెకన్ల వ్యవధిలో ఎలా సాధ్యమని మేధావులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**ఈవీఎంల పై పెరుగుతున్న అనుమానాలు** ప్రపంచంలోని అగ్రరాజ్యాలైన అమెరికా, జపాన్, రష్యా వంటి దేశాలే నేటికీ బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తుంటే, భారత్‌లో ఈవీఎంల వినియోగం వల్ల ఇలాంటి 'మాయాజాలం' సాధ్యమవుతోందని పరకాల ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్రంలోని మెజారిటీ బూత్‌లలో సాయంత్రం 6–7 గంటలకే ఓటర్లు పలచబడ్డారని, కానీ రికార్డుల్లో అర్ధరాత్రి వరకు పోలింగ్ చూపించడం వెనుక ఈవీఎంల ట్యాంపరింగ్ ఉండి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి** ఈ ఆధారాలను పరిగణనలోకి తీసుకుని గౌరవ సుప్రీంకోర్టు తక్షణమే జోక్యం చేసుకోవాలని నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలని కాపాడటానికి, దోషులను కఠినంగా శిక్షించి, అవసరమైతే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ప్రజలు తిరుగుబాటు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.

# అక్రమాలకు నిలయంగా మారిన రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ను తొలగించాలి.

**ఆర్ యూ రిజిస్ట్రార్ బాధ్యతల నాటి నుండి నేటి వరకు సమగ్రంగా విచారణ జరిపించాలి.**

**వీసీ కి ఇచ్చిన వినతిపత్రాలు గాలికొదిలేసిన వైనం.**

**రాయలసీమ యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతి లు,అక్రమాలను అరికట్టాలి.**

**ఏజీ ఆడిట్ ను నిష్పక్షపాతంగా జరిపించాలి.**

**ఉన్నతాధికారుల సంవత్సరం పాలనలో అభివృద్ధి శూన్యం.**

**యూనివర్సిటీ అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తాం.**

**పత్రికా విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఎ, పిడిఎస్ యు, ఆర్ పిఎస్ఎఫ్ సంఘాల నాయకులు**

**కర్నూలు నంది పత్రిక......**అవినీతి, అక్రమాలకు నిలయంగా రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ను తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కె.రమణ ,ఆర్ పిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.నాగరాజు లు డిమాండ్ చేశారు. గురువారం యూనివర్సిటీలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టిన నుండి నిత్యం వివాదాలకు నిలయంగా మారారని ఆరోపించారు. వర్సిటీలోని విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా పట్టించుకోకుండా, గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహించడం జరుగుతుందని అసహనం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో అన్ని తానైనా నడిపిస్తూ, ప్రతి పనికి వాటా అంటూ, టెండర్ల నియామకాల్లో కూడా ముడుపులు ముట్టజెప్పాల్సిందే అంటూ రిజిస్ట్రార్ లోపాయికారి ఒప్పందాలు కుదురుచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో ఉన్నోళ్లకు ఉన్నంత, తిన్నోళ్లకు తిన్నంత అన్న చల్లంగా రిజిస్టర్ వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. యూనివర్సిటీ ఖజానాను మరమ్మత్తులు,పనుల పేరుతో ఖాళీ చేసి ప్రక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కాన్వకేషన్ కు ఆడిట్ లేని కారణంగా విచ్చలవిడిగా లక్షల రూపాయలు ఖర్చు చేశారని, వాటిని నేటికీ ఏమాత్రం కూడా బహిర్గతం చేయలేదని అన్నారు. రిజిస్ట్రార్ బీఈడీ కళాశాలల యాజమాన్యాలతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని, బీఈడీ కళాశాలలో జరగాల్సిన అనుమతులకు సంబంధించిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ను యూనివర్సిటీలో జరపడం జరుగుతుందని, తద్వారా బిల్డింగ్ లేని కళాశాలల యొక్క యాజమాన్యాల మేలును తలపించడం కోసమే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అనేక అక్రమాలు జరిగాయని, వర్సిటీలో ఏజీ ఆడిట్ జరుగుతోందని, ఈ ఆడిట్ నిష్పక్షపాతంగా జరిపించాలని, జరిపించడం ద్వారానే అవినీతి, అక్రమాలు బయటికి వస్తాయని అన్నారు. ఉన్నతాధికారులు సంవత్సరం కాలం పూర్తి చేసుకున్నప్పటికీ కూడా ఏ మాత్రం కూడా వర్సిటీ అభివృద్ధికి నోచుకోకుండా ఉందని అన్నారు. రిజిస్ట్రార్ ను తొలగించాలని అనేకమార్లు వర్సిటీ వీసీ కి విన్నపిస్తే, ఇచ్చిన వినతి పత్రాలు, చెప్పిన విన్నపాలు గాలికి గాలికి వదిలేసి, కనురెప్పల కాపాడుకుంటున్నారని అన్నారు. కావున రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు, యూనివర్సిటీ వీసీ స్పందించి తక్షణమే రిజిస్ట్రార్ ను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, విస్తృతంగా ఆందోళనలో నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హరీష్, ఏఐఎస్ఎ నాయకులు శిరీష,కవిత, సురేష్,రాజు, పిడిఎస్ యు నాయకులు అస్లామ్, ఆర్పిఎస్ఎఫ్ నాయకులు బాలాజీ, వనములయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతుల కష్టం, వ్యవసాయ ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకోవాలి..

### ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు నంది పత్రిక....** ఆహారాన్ని పండించే రైతుల కష్టాన్ని, వ్యవసాయ ప్రాముఖ్యతను నేటి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...నగరంలోని కృష్ణా నగర్ లో గల సర్వేపల్లి విద్యా నిలయం పాఠశాలలో నిర్వహించిన స్నాప్స్ ఫుడ్ కార్నివాల్ ను ఆయన ప్రారంభించారు... ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించిన ఎంపీ, వాటిని రుచి చూసారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలల్లో ఫుడ్ కార్నివాల్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలు పంటలు పండించే రైతుల గురించి, ఆహరం యొక్క విలువను తెలుసుకోవడంతో పాటు వ్యాపార నైపుణ్యాలను పెంపోందించుకుంటారన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, స్థానిక కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి, పాఠశాల చైర్మన్ దీక్షిత్, కరస్పాండెంట్ శేషన్న, ప్రిన్సిపల్ అరుణ శ్రీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.








## ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేసి ఈ వారాంతానికి నూరు శాతం ప్రగతి సాధించాలి.

**ఈ కేవైసీ వేగవంతంగా పూర్తి చేయాలి.**

**ఎంపీడీవోలు, తహసిల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించాలి.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 నంది పత్రిక**

జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గురువారం ఏకీకృత కుటుంబ సర్వే, ఈకేవైసీ అంశాలపై ఎంపీడీవోలు, తహసిల్దారులు సంబంధిత అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేసి ఈ వారాంతానికి నూరు శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలన్నారు. ఏకీకృత కుటుంబ సర్వే ఇతర జిల్లాలతో పోలిస్తే వెనుకబడి ఉండడంపై సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో 6,30,855 గృహాలు సర్వే చేయవలసి ఉండగా ఇప్పటి వరకు 4,10,587 గృహాలు సర్వే పూర్తయిందని ఇంకను 2,20,268 గృహాలు సర్వే పూర్తి చేయవలసి ఉందని, అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఇంకను 1,39,453 మందికి ఈ కేవైసీ చేయవలసి ఉండగా ఈరోజు వరకు 42,487 మందికి ఈ కేవైసీ పూర్తి చేయడం జరిగిందని ఇంకను 85,884 ఈకేవైసీ పూర్తి చేయవలసి ఉందని, కావున ఈకేవైసీ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే ఈ కేవైసీ ప్రక్రియపై ప్రతిరోజు సమీక్షించాలని జిల్లా రెవెన్యూ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. సిబ్బంది ఉదయం 7. 00 గంటల నుండి క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పర్యటించి సిబ్బంది పనితీరును పరిశీలించాలన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ వారాంతం నాటికి ఏకీకృత కుటుంబ సర్వే నూరు శాతం సాధించేందుకు అధికారులు, సిబ్బంది కష్టపడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.గీతాబాయి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్వోలపై పని ఒత్తిడిని తగ్గించాలి.



**కొత్తపల్లి – నంది పత్రిక:** రెవెన్యూ శాఖలో ఆయా గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న వీఆర్వోలపై పని ఒత్తిడిని తగ్గించాలని ఆసంఘం నాయకులు శ్రీనివాసులు, వేణుగోపాల్, కృష్ణారెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పని ఒత్తిడితో ప్రమాదాల పాలు అయిన, ఆత్మహత్యలు చేసుకున్న చనిపోయిన వీఆర్వోలకు సంతాపం తెలియచేస్తూ మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీఆర్వోలపై పని ఒత్తిడిని పెంచుతున్న అధికారుల వైఖరిపై రాష్ట్ర వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశామన్నారు. డిపార్ట్మెంట్ జాబ్ చార్ట్ ప్రకారం ఏ జాబ్ చార్జ్ ప్రకారం విధులు నిర్వర్తించాలో అర్థం కావడంలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్క్ టూ రూల్ అమలు చేస్తూఉంటే కావాలని కొంతమంది అధికారులు షోకాజ్ నోటీసులు ఇవ్వడం, బలవంతంగా రాత్రులు, పగలు టైంతో సంబందం లేకుండా సెలవురోజులు, పండుగ రోజుల్లో కూడా పనిచేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇలాంటీ అధికారుల భారీ నుంచి రక్షించుకొనేందుకు వీఆర్వోల సంఘం నాయకులు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ' వీఆర్వోలు అశోక్ కుమార్, లింగేశ్వర్, చంద్రశేఖర్, రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి...వికలాంగుల జె ఏ సి



**బనగానపల్లె ఫిబ్రవరి 19 నందిపత్రిక** బనగానపల్లె మండలం లోని దివ్యాంగులకు అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అందనం దేవరాజు గురువారం ఆర్డీవోకు వినతిపత్రం సమ ర్పించారు. అనంతరం దేవరాజు మాట్లాడుతూ దశాబ్దాలుగా దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీఓ దివ్యాంగులు గ్రామ సచివాలయంలో తమ పేరు నమోదు చేసుకుంటే దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తారని వికలాంగుల సంఘానికి తెలిపారని దేవరాజు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల నాయకులు గోపి భాష రాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

### కల్వల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.



**కేసముద్రం, ఫిబ్రవరి 19(నంది పత్రిక):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కల్వలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ఎంఈఓగా సంకెపల్లి హిత్విక, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా కడారి మేఘనలు వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి అత్యుత్తమైనదని, ప్రతి వృత్తిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనని, భావి భారత పౌరులైన విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి వివిధ రంగాల్లో స్థిరపడి, తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గోపి, స్వరూప, హరికృష్ణ, కృష్ణ, శ్రీదేవి, మోహనకృష్ణ, దీప, శెహనాబి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి లాంటి మత్తు పదార్థాల వినియోగం నేరం.

### ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు.






**కేసముద్రం, ఫిబ్రవరి 19(నంది పత్రిక):** సమాజంలో గంజాయి లాంటి మత్తు పదార్థాల వినియోగం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ వాటి బారిన పడకుండా ఉండాలని గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి అన్నారు. గురువారం కల్వల మోడల్ స్కూల్/ కళాశాలలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల దుర్వినియోగంపై ఎక్సైజ్ సిఐ. బిక్షపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలను సిఐ వివరించారు. విద్యార్థులు ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా, తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా, మంచిగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించి, జీవితంలో ఉన్నత ఉద్యోగులుగా స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయులు మద్దినేని వీరబాబు, సురేందర్, ఫిజికల్ డైరెక్టర్ లలిత, హెల్త్ కేర్ ప్రవళిక, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'స్నాక్' ఫుడ్ డెలివరీ యాప్‌ను మూసివేసిన స్విగ్గీ


ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ తన 15 నిమిషాల ఫుడ్ డెలివరీ యాప్ 'స్నాక్' సేవలను ప్రారంభించిన ఏడాదిలోనే మూసివేసింది. తీవ్ర పోటీ, పెరుగుతున్న నష్టాల కారణంగా 'స్నాక్'ను మూసివేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యాపారంలో ఆశించిన స్థాయిలో లాభాలు లేకపోవడంతో కార్యకలాపాలను నిలిపివేసింది. దీర్ఘకాలంలో వృద్ధికి అవకాశం ఉన్న వ్యాపారాలపై దృష్టి సారించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్విగ్గీ కంపెనీ అంతర్గత ఈ–మెయిల్‌లో పేర్కొంది. క్విక్ కామర్స్ సంస్థలైన జెప్టో 'కేఫ్', బ్లింకిట్ 'బిస్ట్రో'ను ప్రారంభించడంతో స్విగ్గీ కూడా 'స్నాక్'ను ప్రారంభించింది. స్నాక్స్, బేవరేజెస్, మినీ మీల్స్, కేక్స్, కుకీస్ వంటివి దీని ద్వారా విక్రయిస్తారు. హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లకు సరఫరా చేసే వెండర్ల నుంచి ఈ సంస్థలు ఆహార పదార్థాలను సేకరించి డార్క్ స్టోర్ నుంచి సరఫరా చేస్తుంటారు. పరిమిత సంఖ్యలో సేల్స్, లాభదాయకంగా లేకపోవడం వంటి కారణాలతో ఈ ప్లాట్ ఫామ్ ను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నది.

# ములుగు జిల్లాలో 'ఫర్టిలైజర్ యాప్' విధానం వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు

**- పాత పద్ధతిలో యూరియా పంపిణీ చేయాలని విజ్ఞప్తి**

**- " అన్నదాతను రక్షించండి - పంటను కాపాడండి"**

**- "అన్నదాత బతికితేనే దేశం బతుకుతుంది" అనే భావంతో ప్రభుత్వం ఆలోచించాలి**




**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 ( నంది పత్రిక )** ములుగు జిల్లా వ్యాప్తంగా చిన్న, సన్నకారు రైతులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫర్టిలైజర్ యాప్' విధానం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రెండు ఎకరాల వరి పొలం సాగు చేస్తున్న రైతులు స్మార్ట్‌ఫోన్ సౌకర్యం లేక యూరియా బుక్ చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో అనేక మంది రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం వల్ల యాప్ ద్వారా నమోదు చేయడం, బుకింగ్ చేయడం సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వరి నాట్లు వేసి రెండు నెలలు దాటుతున్నా ఎరువులు అందక పంట ఎదుగుదల ఆగిపోతుందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. సరైన సమయంలో యూరియా అందకపోతే దిగుబడి తీవ్రంగా పడిపోవచ్చని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం యూరియా పక్కదారి పట్టకుండా నియంత్రణ కోసం 'ఫర్టిలైజర్ యాప్' విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే క్షేత్రస్థాయిలో అమలులో ఎదురవుతున్న సమస్యలు అన్నదాతలకు శాపంగా మారుతున్నాయి. ఒకరిద్దరి సమస్య కాకుండా స్మార్ట్‌ఫోన్ వినియోగం లేని అనేక మంది రైతులు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. రైతుల ప్రధాన డిమాండ్లను ఆలోచించాలని, స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు ప్రత్యామ్నాయ విధానం కల్పించాలి. పాత విధానంలోనే ఎరువుల పంపిణీ చేపట్టాలి. గ్రామ స్థాయిలో వ్యవసాయ అధికారుల ద్వారా నమోదు సదుపాయం కల్పించాలి వరి పంటను కాపాడేందుకు అత్యవసరంగా యూరియా సరఫరా చేయాలని రైతుల ఆవేదనను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని, లేదంటే పంట నష్టపోయే ప్రమాదం ఉందని బాధితులు ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. "అన్నదాత బతికితేనే దేశం బతుకుతుంది" అనే భావంతో ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలి" అని రైతులు కోరుతున్నారు.

## కేసముద్రం(వి)లో మృతుల కుటుంబాలకు 75 కిలోల బియ్యం అందజేత.



**కేసముద్రం, ఫిబ్రవరి 19(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి కేసముద్రం(వి)లో ఇటీవల అకాల మరణం చెందిన కొలిపాక నాగరాజు, బొల్లోజు ప్రార్థనచారిల మృతికి సంతాపం తెలుపుతూ టీపీసీసీ ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ ఇరు కుటుంబాలకు 75 కేజీల చొప్పున అందించిన బియ్యాన్ని ఆయా కుటుంబాలకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కేసముద్రం విలేజ్ వైస్ ప్రెసిడెంట్ కత్తెరసాల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, మాజీ వార్డ్ సభ్యురాలు మేకల లచ్చమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సోసకండ్ల సుభాష్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు గుండు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెండెల లక్ష్మణ్, గూబ వెంకన్న, కొలిపాక శ్రీను పాల్గొని మృతుల కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.



## అంబాల లక్ష్మికి నివాళులర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు



**కేసముద్రం, ఫిబ్రవరి 19(నంది పత్రిక):** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు అంబాల బిక్షపతి సతీమణి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం అంబాల బిక్షపతిని, కుమారులు అంబాల భాస్కర్, మురళి, కిరణ్, ఇతర కుటుంబ సభ్యులను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మర్రి నారాయణ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి సర్పంచ్ పవన్, మాజీ సర్పంచ్ గాండ్ల వెంకన్న బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు.

## మంగమ్మ కుటుంబానికి అండగా రంగాపురం గ్రామ నాయకులు.



**కేసముద్రం, ఫిబ్రవరి 19(నంది పత్రిక):** రంగాపురం గ్రామానికి చెందిన మాలోత్ మంగమ్మ ఇటీవల స్వర్గస్థులవగా గురువారం మంగమ్మ దశదిన కర్మ సందర్భంగా గ్రామ నాయకులు మంగమ్మ నివాసానికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఇలాంటి కష్టసమయంలో మంగమ్మ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో, మంగమ్మ కుమారులు హరిలాల్, శ్రీనివాస్, బాబులకు ఖర్చుల నిమిత్తం నాయకులు అందరూ కలిసి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగమ్మ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మంగమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కందునూరి మహేష్, మాలోత్ జనార్ధన్, భూక్యా లింగ్యా, బొట్టు రమేష్, భూక్య వీరన్న, భూక్య కరుణాకర్, జాటోత్ రాజేందర్, భూక్య రఘుపతి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# అథ్లెట్ యాతం నాగబాబును అభినందించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 నంది పత్రిక** మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్పూర్ జిల్లా గోఖలపూర్ గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ నందు ఫిబ్రవరి 13 నుండి 15 వరకు నిర్వహించిన అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ మీట్ 2026 నందు పాల్గొని రెండు బంగారు పథకాలు, రెండు వెండి పథకాలు, ఒక కాంస్య పథకాన్ని గెలుపొందిన యాతం నాగబాబు కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలిసి అథ్లెటిక్స్ లో గెలుపొందిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నాగబాబును అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ అథ్లెటిక్స్ లో 22 రాష్ట్రముల నుండి 3,400 మంది పాల్గొనడం జరిగింది. 45వ నేషనల్ మాస్టర్స్ లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన యాతం నాగబాబు 800 మీటర్స్ పరుగు పందెం నందు మొదట స్థానంలో నిలిచి బంగారు పతకం, 1500 మీటర్స్ పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం, 400 మీటర్స్ పరుగు పందెం నందు ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం, 4ఐ400 మీటర్ల రిలే పరుగు పందెం నందు ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం, 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెం నందు తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం మొత్తం 5 విభాగాలు నందు పాల్గొని మొత్తం రెండు బంగారు పతకములు, రెండు వెండి పతకములు, ఒక కాంస్య పతకము మొత్తం 5 పతకములను సాధించడం జరిగింది. వీరు ప్రస్తుతం భీమవరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా మలేరియా విభాగం నందు సహాయ మలేరియా అధికారిగా పనిచేయుచున్నారు. వీరు 2026 మార్చి నెలలో థాయిలాండ్ లో నిర్వహించనున్న ప్రపంచ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంలో డిఎంహెచ్వో జి.గీతాబాయి ఉన్నారు.



## అమరావతిలో ఫిబ్రవరి 20న నిర్వహించనున్న జనాభా లెక్కల సేకరణ-2027 రాష్ట్రస్థాయి సమావేశానికి హాజరుకానున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 నంది పత్రిక** రేపు ఫిబ్రవరి 20న రాష్ట్ర సచివాలయంలో జనాభా లెక్కల సేకరణ–2027పై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించనున్నారు. రేపు ఈ సమావేశానికి పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరుకానున్నారు. శుక్రవారం ఉ.10.30 గం.ల నుండి సా.4గం.ల వరకు ఎపి సచివాలయం 5వ భవనంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధ్యక్షతన జనాభా లెక్కల సేకరణ 2027పై ఒకరోజు రాష్ట్రస్థాయి సమావేశం జరగనుంది. ఈసమావేశంలో జనాభా లెక్కల సేకరణ–2027కు సంబంధించిన సన్నద్ధత, ఇతర అంశాలపై చర్చించనున్నారు. అలాగే మాస్టర్ ట్రైనర్స్, ఫీల్డు ట్రైనర్ల ఖరారు, జిల్లా సెన్సస్ అధికారులు, చార్జి అధికారులకు మూడు రోజుల శిక్షణ తదితర అంశాలపై చర్చించనున్నారు.

## నిషేదిత భూముల జాబితా - 22-ఎ కు సంబంధించి అర్జీదార్ల నుండి వచ్చిన దరఖాస్తులు విచారణ అనంతరం 06 దరఖాస్తులు ఆమోదం.

**ప్రతి వారంలో మంగళవారం 22- ఎ కు సంబంధించిన అర్జీదారుల దరఖాస్తులు విచారణ. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.**



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 నంది పత్రిక** ఆంధ్ర ప్రదేశ్ రిజిస్ట్రేషన్ చట్టం –1908 నిషేదిత భూముల జాబితా 22–ఎ నుండి భూముల తొలగింపు కొరకు దాఖలు చేసిన అర్జీల విషయమై మండలాలు వారిగా అత్తిలి –0 1, కాళ్ళ 04, పోడూరు 02, తాడేపల్లిగూడెం 02 మొత్తం 09 అర్జీలపై సంబంధిత తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు, సర్వే సిబ్బందితో విచారణ జరిపి, రికార్డులను పరిశీలించి అనంతరం 06 అర్జీలను ఆమోదించడమైనదని జిల్లా జాయింట్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. మిగిలిన 03 అర్జీల విషయమై పూర్తి స్థాయి రికార్డుతో ఫిబ్రవరి 24న విచారణకు హాజరు కావాలన్నారు. అదే విధముగా ప్రతి మంగళవారం (సెలవు దినం మినహాయించి) సుమారు 10 నుండి 15 22–ఎ అర్జీలపై విచారణ చేపట్టడం జరుగుతుందని, ఈ విషయమై పూర్తిస్థాయిలో రికార్డుతో హాజరు కావలసిందిగా జిల్లాలోని తహశీల్దార్లను జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.



# తెలంగాణ ప్రభుత్వం ఒంటిపూట బడులపై ఆదేశాలు

**- మార్చి 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు మొదలు**

**- ప్రతిరోజు ఉదయము 8 గంటలకు తరగతులు ప్రారంభం**

**- 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం అందిస్తారు.**

**- పదవ తరగతి పరీక్ష కేంద్రాల పాఠశాలలకు 1 గంటలకు తరగతులు మొదలవుతాయి**

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19( నంది పత్రిక ) తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మార్చి 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సమయ పట్టిక ప్రకారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. అనంతరం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తారు. అయితే పదో తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. అలాంటి పాఠశాలల్లో మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి సెలవులు ఏప్రిల్ 24 నుండి ప్రారంభమవుతాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. 2026-27విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠశాలలు జూన్ 12న తిరిగి ప్రారంభమవుతాయని పేర్కొంది.ఇక రంజాన్ సందర్భంగా కూడా పాఠశాల సమయాల్లో మార్పులు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ మరియు ఎయిడెడ్ ఉర్దూ మీడియం పాఠశాలల్లో ప్రత్యేక టైమ్‌టేబుల్ అమలు చేయాలని ఆదేశించారు. ఆ పాఠశాలల్లో ఉదయం 8 గంటల నుండి



మధ్యాహ్నం 1:30 గంటల వరకు తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. అవసరమైతే వారానికి ఒక రోజు అదనంగా తరగతులునిర్వహించవచ్చని కూడా విద్యాశాఖ సూచించింది. విద్యార్థుల ఆరోగ్యం, పరీక్షల నిర్వహణ, మతపరమైన సందర్భాలను సమన్వయం చేస్తూ ఈ మార్పులు చేపట్టినట్లు అధికారులువెల్లడించారు. తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మార్చి 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు.



కేసముద్రం, ఫిబ్రవరి 19(నంది పత్రిక):కేసముద్రం మున్సిపల్ పరిధిలోని విలేజ్ కేసముద్రంలో శివాజీ మహారాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని చత్రపతి శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ అని కొనియాడారు. శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పదవ వార్డ్ కౌన్సిలర్ మేకల శారద సురేష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, కనుకుల రాంబాబు, ఎలగలబోయిన అనిల్, మాసాడి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు ఉప్పునూతుల రమేష్, సముద్రాల మహేష్, కముటం స్వామి, నారబోయిన రమేష్, కుమార్, దేవేందర్, గూబ శ్రీకాంత్, రుద్ర సందీప్, సునీల్ యాదవ్, సట్ల అనూన్, శివ, కార్తీక్ రెడ్డి, కోడి కుమార్, తోట భరత్, శ్రీనివాస చారి, సందీప్ చారి, యాసీన్, సాదిక్, ఆరిఫ్, అయుబ్ తదితరులు పాల్గొన్నారు.



# బండి ఆత్మకూరులో గ్రామోత్సవం

### ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 19: మహాశివరాత్రి సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. వేలాదిగా భక్తులు సిద్దేశ్వర స్వామిని సందర్శించి పూజలు నిర్వహించి భక్తి పారవశ్యంలో మునిగితేలారు. సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని చేరుకునేందుకు నంద్యాల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఉచిత ప్రయాణం కావడంతో భక్తులు వేల సంఖ్యలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించారు. ప్రత్యేకించి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగలా జరిగింది. అయితే భక్తులు మాత్రం దోమలతో అవస్థలు పడాల్సి వచ్చింది. దేవాదాయ శాఖ అధికారులు దోమలను నిర్మూలించే ప్రయత్నంలో ఫాగింగ్ ఏర్పాటు చేసినప్పటికీ పెద్దగా ఫలితం కల్పించలేదు. శివరాత్రి జాగారం నాడు కూడా భక్తులు దోమకాటులకు గురై అవకాశాలు పడ్డారు. పుణ్యక్షేత్రంలో భక్తులు ఎలాంటి అనారోగ్యాలకు పూరి కాకుండా ప్రత్యేకంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జగన్మోహన్ పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవాల సందర్భంగా వృషభ రాజ పోటీలను గాడిద పందాలను సైతం నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఓంకారం,విష్ణునంది,శివ నంది, గుండ్ల బ్రహ్మేశ్వరం పుణ్యక్షేత్రాలలో భక్తులకు అన్నదాన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాల అనంతరం బుధవారం ఉత్సవమూర్తులు బండి ఆత్మకూరు కు చేరుకున్నారు. వడ్డెర కులస్తులు ఉత్సవమూర్తుల



పల్లకిని ఓంకార పుణ్యక్షేత్రం నుండి కాలి నడకన తీసుకొని వచ్చారు. మేళ తాళాల మధ్య గ్రామానికి వచ్చిన ఉత్సవమూర్తులైన పార్వతీ పరమేశ్వరులకు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి వారి కృపకు పాత్రులయ్యారు.

## గుండంపాడు లో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి 11 వ వార్షికోత్సవం .

**విశేష పూజలు మహిళలకు క్రీడా పోటీలు భక్తులకు అన్నదానం**

**గ్రామోత్సవం సందర్భంగా కళాకారుల నృత్య ప్రదర్శనలు,**



శిరివెళ్ల (నంది పత్రిక) : సిరివెళ్ల మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 11వ వార్షికోత్సవం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా జరగనున్నదని గ్రామస్తులు తెలియజేశారు. 11వ వార్షికోత్సవం సందర్భంగా మూల విరాట్ కు ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకం కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మధ్యాహ్నం హాజరైన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ముగ్గుల పోటీలలో ప్రతిభ చాటుకున్న మహిళలకు ప్రధమ బహుమతి కింద 3016 రూపాయలు ద్వితీయ బహుమతి కింద 1500 రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు. సాయంత్రం గ్రామ ఉత్సవం సందర్భంగా గొప్ప కళాకారులచే కోలాట నృత్య ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయని గుండంపాడు గ్రామ ప్రజలు తెలియజేశారు.

# బ్రహ్మోత్సవాలకు ముందుగా అహోబిలంలో మాక్ డ్రిల్





ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి19, నంది పత్రిక పవిత్ర పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరగనున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఆళ్లగడ్డ సబ్-డివిజన్ పోలీసులు, రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య విభాగాలు, ఆలయ సిబ్బంది, భక్తులతో సమగ్ర అత్యవసర సంసిద్ధత, సామర్థ్య నిర్మాణ సెషన్‌ను గురువారం నిర్వహించారు. ముందుగా అగ్ని ప్రమాదాలు, తొక్కిసలాట పరిస్థితులు, వ్యక్తిగత భద్రత ముప్పులు వంటి వివిధ అత్యవసర పరిస్థితులను అనుకరించారు. ఏదైనా ఊహించని సంఘటన సమయంలో సమన్వయంతో, సమర్థవంతమైన ప్రతిస్పందనను నిర్ధారించడానికి ప్రతి విభాగం యొక్క పాత్రలు, బాధ్యతలను స్పష్టంగా వివరించారు. అప్రమత్తత, సంసిద్ధత, అంతర్-విభాగ సమన్వయం, వేగవంతమైన ప్రతిస్పందన విధానాలపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడిందనీ, ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు ప్రాధాన్యత రిస్క్ ప్రోటోకాల్‌లను హైలైట్ చేశారు. వైద్య బృందాలు ప్రథమ చికిత్స విధానాలను ప్రదర్శించారు. అలాగే ప్రాణాలను కాపాడటానికి బాధితులకు తక్షణ చికిత్స కోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడానికి ఏర్పాట్లు వివరించారు.అహోబిలం బ్రహ్మోత్సవాలకు ముందస్తు సంసిద్ధతను నిర్ధారిస్తూ, ఆళ్లగడ్డ సబ్-డివిజన్ బృందం మాక్ డ్రిల్‌లో భాగంగా రెస్క్యూ ఆపరేషన్‌లను విజయవంతంగా నిర్వహించారు. విపత్తు నిర్వహణ సామర్థ్యాలను బలోపేతం చేయడం, అహోబిలం ఆలయాన్ని సందర్శించే భక్తుల భద్రతే మాక్ డ్రిల్ యొక్క లక్ష్యం డీఎస్పీ ప్రమోద్ తెలిపారు. ఈ మాక్ డ్రిల్ లో ఆళ్లగడ్డ ఎం ఆర్ ఒ జ్యోతి రత్న కుమారి, ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ బి. వి. రమణ , ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ ఎమ్ యుగంధర్ ,ఆళ్లగడ్డ సబ్ డివిజన్ ఎస్ ఐ లు, హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణపై అసెంబ్లీలో గర్జించిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**హర్షం వ్యక్తం చేసిన వాల్మీకి బోయ సంఘం.**

**వాల్మీకి గిరిజన హక్కుల కోసం 70 ఏళ్ల పోరాటం - ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైంది:**

**గుజ్జుల గౌరీశ్వర నాయుడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.**





నందికొట్కూరు ఫిబ్రవరి 19( నంది పత్రిక )ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నేడు రాయదుర్గం శాసనసభ్యులు గౌరవనీయులు కాలువ శ్రీనివాసులు వాల్మీకి బోయ కులస్థుల చిరకాల వాంఛ అయిన ఎస్టీ (గా) రిజర్వేషన్ పునరుద్ధరణ అంశాన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సామాజిక న్యాయ పోరాటంపై ఆయన అసెంబ్లీ వేదికగా గళమెత్తడం పట్ల వాల్మీకి సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేస్తుందని మహర్షి వాల్మీకి బోయ సంఘ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు అన్నారు. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు మాట్లాడుతూ చారిత్రక వివక్షకు చరమగీతం పాడాలని, వాల్మీకి బోయల గిరిజన హక్కుల పోరాటం నిన్న మొన్నటిది కాదని, ఇది 1956 నుండి కొనసాగుతున్న సుదీర్ఘ పోరాటమని గుర్తు చేశారు.1956లోనే కర్నూలు పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు గాదె లింగన్న గౌడ పార్లమెంటు రికార్డుల సాక్షిగా మన జాతి గిరిజన హక్కుల కోసం అద్భుతంగా గళమెత్తారనీ నాటి నుండి నేటి అసెంబ్లీలో కాలువ శ్రీనివాసులు వరకు ఎందరో ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో గొంతు వినిపించినా, ఈ సమస్యపై ఉన్న వివక్ష కారణంగా ఇంకా పరిష్కారం లభించకపోవడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వంపై గంపెడు ఆశలతో, ప్రస్తుత ప్రభుత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నుండి గిరిజనులుగా ఉన్న వాల్మీకి బోయలను సాంకేతిక కారణాలతో జాబితా నుండి తొలగించడం ద్వారా జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన చారిత్రక ఆధారాలు ఉన్నాయని తెలిపారు.రాబోయే మూడేళ్ల కాలంలోనే ఈ గిరిజన హక్కుల పునరుద్ధరణ ప్రక్రియను పూర్తి చేస్తే, వాల్మీకి బిడ్డలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో న్యాయం జరుగుతుందని తాము బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు.తమ జాతి వెనుకబాటుతనాన్ని గుర్తించి, పట్టుదలతో అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహర్షి వాల్మీకి బోయ సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేసున్నమన్నారు.

# వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతినేలా కథనాలు

సాక్షి మీడియాకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లీగల్ నోటీసులు జారీ చేశారు. తనకు వ్యతిరేకంగా కథనాలు రాయడంతోపాటు తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కథనాలు ఉంటున్నాయంటూ నోటీసులు పంపారు. గురువారం ఇందిరా టెలివిజన్ ఎండీ వైఎస్ భారతి రెడ్డి, ఎడిటర్, బ్యూరో చీఫ్, బోర్డు డైరెక్టర్లతో సహా సాక్షి మీడియా ప్రతినిధులకు లీగల్ నోటీసులు పంపించారు.

నోటీసులను న్యాయవాది ఉమేశ్ చంద్ర జారీ చేశారు. తనకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో రఘురామ డిమాండ్ చేశారు. లేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అదే విధంగా పరిహారంగా రూ.కోటి చెల్లించాలని, ఆ మొత్తాన్ని అమరావతి రైతులకు ఇవ్వాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.



# ముత్తాత సమాధి కోసం 19 ఏళ్ల అన్వేషణ..

**ఇంగ్లండ్ నుంచి హైదరాబాద్‌కు బ్రిటిష్ పౌరుడులి**
**130 ఏళ్ల క్రితంహైదరాబాద్‌లో కన్నుమూసిన తన ముత్తాత సమాధిని గుర్తింపు**
**సికింద్రాబాద్ రెజిమెంట్‌లో లెఫ్టినెంట్‌గా పని చేశారు.**
**1906 ఆగస్టు 4న అనారోగ్యంతో తిరుమలగిరి ఆసుపత్రిలో కన్నుమూశారు.**



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19( నంది పత్రిక )** దేశాలు ఖండాలు దాటిన ప్రేమ, అనుబంధాలకు సరిహద్దులు ఉండవన్న మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది ఓ భావోద్వేగ ఘటన. ఏకంగా 130 ఏళ్ల క్రితంహైదరాబాద్‌లో కన్నుమూసిన తన ముత్తాత సమాధిని వెతుక్కుంటూ ఇంగ్లండ్‌కు చెందిన ఓ బ్రిటిష్ పౌరుడు నగరానికి రావడం విశేషం. ఇంగ్లండ్‌కు చెందిన రాబిన్ డిక్సన్ తన ఇంట్లోని పాత దస్త్రాలను పరిశీలిస్తూ ఉండగా, తన ముత్తాత చార్లెస్ విల్సన్ బ్రిటిష్ ఇండియాలో మరణించారని తెలుసుకున్నారు. 1880లో బ్రిటిష్ సైన్యంలో చేరిన చార్లెస్ విల్సన్ బెంగళూరు, మద్రాసు ప్రాంతాల్లో సేవలందించారు. అనంతరం సికింద్రాబాద్ రెజిమెంట్‌లో లెఫ్టినెంట్‌గా పనిచేస్తూ 1906 ఆగస్టు 4న అనారోగ్యంతో తిరుమలగిరి ఆసుపత్రిలో కన్నుమూశారు. అప్పటికి ఆయన వయసు 48 సంవత్సరాలు. తన పూర్వీకుడి సమాధి ఎక్కడుందో తెలుసుకోవాలని రాబిన్ గట్టిగా సంకల్పించారు. దాదాపు 19 ఏళ్ల పాటు బెంగళూరు, చెన్నై, సికింద్రాబాద్ ప్రాంతాల్లో అన్వేషణ కొనసాగించారు. ఈ క్రమంలో స్థానిక జర్నలిస్ట్ రవిరెడ్డి సహకారంతో, ఎనిమిది నెలల క్రితం సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి 'సెమెట్రీ-12'లో చార్లెస్ విల్సన్ సమాధిని గుర్తించగలిగారు. ఈ విషయం తెలిసిన వెంటనే రాబిన్ తన భార్య లిన్‌తో కలిసి ఇంగ్లండ్ నుంచి ప్రత్యేకంగా హైదరాబాద్‌కు చేరుకున్నారు. ముత్తాత సమాధిపై తెల్ల గులాబీలు ఉంచి భావోద్వేగంతో నివాళులర్పించారు. "ఈ క్షణం కోసమే ఇన్నేళ్లుగా ఎదురుచూశాను" అని రాబిన్ కన్నీటి పర్యంతమయ్యారు. ఒక శతాబ్దానికి పైగా సాగిన అనుబంధం, 19 ఏళ్ల అన్వేషణతో సఫలమై ముగిసింది. కుటుంబ బంధాలకు, పూర్వీకులపై ఉన్న మమకారానికి ఇది అరుదైన ఉదాహరణగా నిలిచింది.

## మధ్యాహ్న భోజనం కార్మికురాలి కుటుంబాన్ని పరామర్శించిన...

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19( నంది పత్రిక** ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండల కేంద్రంలో గల చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న అనిరెడ్డి మణెమ్మ ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎంతో శ్రమకోర్చి పనిచేస్తున్నారు మధ్యాహ్న భోజన కార్మికుల తరఫున ఏఐటీయూసీ యూనియన్ ఎన్నో పోరాటాలు చేస్తూ వారికి అండగా నిలిచింది గత ప్రభుత్వాలు ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండానే కాలయాపన జరపడం జరిగింది కావున ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం అయినా మధ్యాహ్న భోజన కార్మికులను మరియు అనిరెడ్డి మణెమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని చెప్పి ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల ములుగు జిల్లా అధ్యక్షురాలు సామ రమా లక్ష్మి మరియు సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి వడి సారయ్య మరియు తదితరులు తదితర సంఘాలకు చెందిన నాయకులు కార్మికులు పాల్గొన్నారు



# ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

**ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం**
**పేదలకు విద తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే**
**చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు**

దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు'

అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన.2.0 హౌసింగ్ స్కీమ్ మంజూరు పత్రాలను పంపిణీ చేసిన నగరపాలక కమిషనర్ మౌర్య.





**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 నంది పత్రిక** తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి 2025-26 సంవత్సరానికి గాను గత సంవత్సరంలో అప్లికేషన్లు పెట్టుకున్న లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీము కింద మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య అర్హులైన లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 హౌసింగ్ స్కీం ద్వారా తిరుపతి నగరంలో సొంత స్థలము కలిగి ఉండి 2025 సంవత్సరంలో అప్లికేషన్ పెట్టుకున్న దాదాపు 130 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని, వాటిని లబ్ధిదారులు సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఒక లక్ష యాభై వేలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు, మొత్తము రెండు లక్షల 50 వేల రూపాయలు లబ్ధిదారులకు సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీంతో పాటు లబ్ధిదారులు సొంతంగా కొంత డబ్బును వెచ్చించి ఇల్లును నిర్మించుకోవాలని తెలిపారు, పట్టాలు తీసుకున్న లబ్ధిదారులందరూ ఈనెల 31 లోపు నిర్మాణాలు ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, జిల్లా హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఈఈ శ్రీరాములు రెడ్డి, డి.ఈ రమణయ్య, హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజు, ఏఈ సంతోష్, లబ్ధిదారులు పాల్గొన్నారు



# తిరుమల లడ్డూ కల్తీపై వైసిపి క్షమాపణలు చెప్పాలి

వైసిపి నేతలు క్షమాపణలు చెప్పిన తరవాతనే చర్చకు ప్రభుత్వం అంగీకరిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శాసనమండలిలో తిరుపతి లడ్డూలో కల్తీ జరుగలేదని వైసీపీ నాయకులు చెప్పింది అబద్ధమని మంత్రి ఆరోపించారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చ జరపాలంటే ముందు వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని మాజీ టీటీడీ చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి స్పష్టంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. ఈ మేరకు వైసీపీపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. మూడు రోజుల నుంచి సంబంధం లేని విషయాలు తీసుకువచ్చి సభా సమయాన్ని వైసీపీ సభ్యులు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని అన్ని నివేదికలు నిర్ధారించాయని, అందుకే కూటమి ప్రభుత్వం పాత టెండర్లను రద్దు చేసి కొత్త టెండర్లను పిలిచిందని మంత్రి వివరించారు. కొత్త టెండర్లలో కిలో నెయ్యి 650 రూపాయలకు ఇచ్చారని చెప్పారు. కిలో నెయ్యి 350 రూపాయలకు ఎక్కడ ఇచ్చారో వైసీపీ సభ్యులు చూపించాలని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. హెరిటేజ్ డైరీ.. ఉన్నత ప్రమాణాలకు పెట్టింది పేరన్నారు మంత్రి. చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కుటుంబం సభ్యులకు అప్పగించారని తెలిపారు.

## నేడే గుండంపాడు లో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి 11 వ వార్షికోత్సవం .

**శుక్రవారం నాడువిశేష పూజలు మహిళలకు క్రీడా పోటీలు భక్తులకు అన్నదానం గ్రామోత్సవం సందర్భంగా కళాకారుల నృత్య ప్రదర్శనలు,**



**శిరివెళ్ల (నంది పత్రిక)** : సిరివెళ్ల మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 11వ వార్షికోత్సవం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా జరగనున్నదని గ్రామస్తులు తెలియజేశారు. 11వ వార్షికోత్సవం సందర్భంగా మూల విరాట్ కు ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకం కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మధ్యాహ్నం హాజరైన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ముగ్గుల పోటీలలో ప్రతిభ చాటుకున్న మహిళలకు ప్రధమ బహుమతి కింద 3016 రూపాయలు ద్వితీయ బహుమతి కింద 1500 రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు. సాయంత్రం గ్రామ ఉత్సవం సందర్భంగా గొప్ప కళాకారులచే కోలాట నృత్య ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయని గుండంపాడు గ్రామ ప్రజలు తెలియజేశారు.

## యాగంటిలో ముగిసిన రైతు సంబరాలు

**విజేతల వృషభరాజముల యజమానులకు బహుమతులు అందజేసిన బీసి రాజారెడ్డి**





**బనగానపల్లె ఫిబ్రవరి 19నందిపత్రిక** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 16 నుండి యాగంటి లో నిర్వహించిన వృషభరాముల బల ప్రదర్శన పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన ఎడ్ల జతల యజమానులకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి గురువారము బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ వృషభరాజముల బల ప్రదర్శన పౌరుషానికి ప్రతీక అని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. ఉమామహేశ్వర స్వామి వార్ల సన్నిధిలో భారీ ఎత్తున రైతు సంబరాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులను బిసి రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. 4 పండ్ల విభాగం న్యూ కేటగిరి సీనియర్ కేటగిరి విభాగాల్లో నిర్వహించిన పోటీలకు రాష్ట్రంలోని నలుమూలల నుంచి 42 ఎడ్ల జతలు రావడం ఎంతో విశేషం అన్నారు. రైతు సంబరాలు అంటే రైతు సోదరులతో పాటు గ్రామీణ ప్రజలు ఎంతో ఆసక్తి కనబరని అన్నారు. పోటీల్లో సీనియర్ కేటగిరి విభాగం పోటీలో 14 జతల లో కృష్ణాజిల్లా గన్నవరం కు చెందిన రాజా చౌదరి వృషభాలు 4500 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. ఈ మేరకు ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు బిసి జనార్దన్ రెడ్డి స్పాన్సర్ చేసిన యూనికాన్ బైకు(1.50 లక్షలు) ను బిసి రాజారెడ్డి చేతుల మీదుగా రాజా చౌదరికి అందజేశారు. అలాగే నంద్యాల జిల్లా పెద్దకొట్టాలకు చెందిన బోరెడ్డి కేశవరెడ్డి వృషభాలకు రెండో బహుమతి రూ.1.25 లక్షలు, బేతంచర్ల మండలం గోర్లగుట్టకు చెందిన ఇంద్రసేనారెడ్డి వృషభాలకు మూడో బహుమతి రూ.1 లక్ష రూపాయలు , బాపట్ల జిల్లా వేటపాలెంకు చెందిన శివ కృష్ణ చౌదరి, శిరీష చౌదరి వృషభాలకు నాలుగో బహుమతి రూ.80000, రాజా చౌదరి, హర్షిని బుల్స్ వృషభాలకు ఐదో బహుమతి రూ.60,000 నగదును బిసి రాజారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో యాగంటి దేవస్థానం చైర్మన్ బండి మౌళిశ్వర రెడ్డి, బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి , రామిరెడ్డి గారి అమర్నాథ్ రెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డి, సంగు శంకశ్వర రెడ్డి, బత్తుల నారాయణ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భూషన్న,పాతపాడు సర్పంచ్ మహేశ్వర రెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి, సంగు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, పాలకమండలి సభ్యులు రామశేఖర్,బండి కుమార్ స్వామి రెడ్డి, బండి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తాత జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించిన మనవళ్ళు.

**అర్పనపల్లి ప్రాథమిక పాఠశాలలో కార్యక్రమ నిర్వహణ.**



**కేసముద్రం, ఫిబ్రవరి 19(నంది పత్రిక):** సేవా భావం, సమాజంపై మమకారం ఉంటే మనిషి లేకపోయినా ఆయన ఆలోచనలు నిలిచిపోతాయని మరోసారి రుజువైంది. అర్పనపల్లి గ్రామ అభివృద్ధి, విద్యాభివృద్ధికి కృషి చేసిన వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థంగా గ్రామంలో గురువారం ఆయన మనవళ్ళు అర్ణవ్ కృష్ణ రెడ్డి, అవ్యాన్ రెడ్డి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా అవసరమైన సుమారు ఎనిమిది వేల రూపాయల విలువగల పరీక్షా ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేసి, పాఠశాల ఉపాధ్యాయులకు డైరీలను అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా వేం పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్ణవ్ కృష్ణ రెడ్డి, అవ్యాన్ రెడ్డి మాట్లాడుతూ మా తాత ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమై గ్రామాభివృద్ధికి కృషి చేశారని, ఆయన సేవాస్ఫూర్తిని మేము కొనసాగించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని ఆశీర్వదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గరపడుతున్న వేళ విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో ఉత్సాహాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అంటారా?

- వైసీపీకి కనీస అవగాహన కూడా లేదు
- ఇందాపూర్,హెరిటేజ్‌కు సంబంధం లేదు... కావాలనే బద్నాం చేసే కుట్ర
- ఆర్థిక మూలాలపై దాడి చేయడం వైసీపీ ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనం
- హెరిటేజ్‌పై వైసీపీ తప్పుడు ప్రచారం, ఆధారాలుంటే చూపాలని మండలిలో సవాలు విసిరిన మంత్రి అచ్చెన్నాయుడు
- ప్రతిరోజూ ఒకే అంశంతో వైసీపీ సభా సమయాన్ని వృథా చేస్తోంది - మంత్రి అచ్చెన్న తీవ్ర ఆగ్రహం

అమరావతి చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19: నంది పత్రిక శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యవహారంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెరిటేజ్ సంస్థపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రతిష్ఠను దెబ్బతీయాలనే దురుద్దేశంతో వైసీపీ సభ్యులు ఆందోళనలు చేపడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇందాపూర్ డెయిరీకి హెరిటేజ్‌కు ఎక్కడా ఎలాంటి సంబంధం లేదని గత రెండు రోజులుగా స్పష్టంగా సమాధానం ఇచ్చినప్పటికీ, అదే అంశాన్ని మళ్లీ మళ్లీ తీసుకొచ్చి సభా సమయాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు.

ఆధారాలుంటే చూపండి...లేదంటే బహిరంగ క్షమాపణ చెప్పాలి ఇందాపూర్‌కు హెరిటేజ్‌కు సంబంధం ఉందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు, ఒక్క చిన్న ఆధారం అయినా చూపించాలని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. కానీ ఆధారాలు చూపకపోగా, బయట ప్రెస్‌మీట్లు పెట్టి చీజ్ ప్యాకెట్లు చూపిస్తూ నెయ్యి ప్యాకెట్లు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. చీజ్,నెయ్యి మధ్య తేడా కూడా తెలియకుండా వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణ మాట్లాడటం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఈ తప్పుడు ప్రచారంపై హెరిటేజ్ సంస్థ బొత్సకు లీగల్ నోటీసులు ఇచ్చిందని, వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనకు ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఆధారాలుంటే చర్చిద్దాం, లేకపోతే అసత్య ప్రచారాన్ని ఆపాలని హెచ్చరించారు. ప్రభుత్వాల పేరుతో వ్యాపారాలు కాదు....హెరిటేజ్ చారిత్రాత్మక నిర్ణయం హెరిటేజ్ సంస్థ ప్రభుత్వాలను అడ్డం పెట్టుకుని వ్యాపార లావాదేవీలు జరపకూడదని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వాల పేరుతో డబ్బులు దోచుకునే సంస్కృతి హెరిటేజ్‌ది కాదని, గతంలో ప్రభుత్వ ధనాన్ని భారతి సిమెంట్ పేరుతో దోచుకున్న చరిత్ర వైసీపీకి మాత్రమే ఉందని తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ నేతల చర్యలు ఫ్యాక్షన్ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని, గతంలో రాయలసీమలో ఫ్యాక్షన్‌ను



ఎలా అరికట్టామో అలాగే ఇప్పుడు కూడా ప్రజల ఆర్థిక మూలాలను దెబ్బతీయాలనే ప్రయత్నాలను సహించబోమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. చీని తోటలు కట్ చేయడం, ఆస్తులు ధ్వంసం చేయడం వంటి పాత పద్ధతులే ఇప్పుడు సంస్థలపై బదనాం చేయడంగా మారాయని మండిపడ్డారు.సభను ఇబ్బందికి గురిచేయడం సరికాదు శాసనమండలిలో ప్రతిరోజూ ఒకే అంశాన్ని తీసుకొచ్చి వాయిదా తీర్మానాలతో సభను ఇబ్బందికి గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మంత్రి హెచ్చరించారు. ఆధారాలుంటే టేబుల్‌పై పెట్టండి, లేదంటే అసత్య ప్రచారం మానేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్యాపిలి పట్టణానికి సరికొత్త వెలుగులు: 30 లక్షలతో బటర్ ఫ్లై లైట్ల ప్రారంభం



నందిపత్రిక -ప్యాపిలి ప్యాపిలి పట్టణం సుందరీకరణలో భాగంగా ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన అత్యాధునిక బటర్ ఫ్లై లైట్లను డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి వైభవంగా ప్రారంభించారు.గురువారం సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో పంచాయతీ పరిధిలో ఈ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి, స్విచ్ ఆన్ చేయడం ద్వారా లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా రహదారి మొత్తం విద్యుత్ కాంతులతో జిగేల్మంది. ప్యాపిలిని ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అందులో భాగంగానే ఈ 30 లక్షల నిధులతో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా అందమైన బటర్ ఫ్లై లైట్లను ఏర్పాటు చేశాం.రాత్రి వేళల్లో ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలను నివారించేందుకు ఈ వెలుతురు ఎంతో ఉపయోగపడుతుందని రాబోయే రోజుల్లో డోన్ నియోజకవర్గవ్యాప్తంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తాం. "ప్రజల కనీస అవసరాలను తీర్చడంతో పాటు, పట్టణాలను ఆధునీకరించడం మా బాధ్యత. ప్యాపిలి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, టి శ్రీనివాసులు, రాజా నారాయణమూర్తి, ఖాజాపీర, బత్తుల రమేష్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పి ఆర్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, మెట్టుపల్లె సుదర్శన్, కొంగనపల్లె మధు, రామ్మోహన్, ప్రసాద్ రెడ్డి,నాగేంద్ర, రామకృష్ణ,వెంకటేష్, రమేష్,రాము, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవంపై దెబ్బ - అనుమతి లేకుండా మరుగుదొడ్డి కూల్చివేతపై గ్రామస్తుల అల్టిమేటం!

**కలెక్టర్ గారూ స్పందించండి! - యర్రగుంట్లలో అక్రమాలపై న్యాయపోరాటానికి సిద్ధమైన ప్రజలు.**

**గ్రామ పంచాయతీ స్థలం ఎవరి సొత్తు? యర్రగుంట్లలో ఉద్రిక్తత!**

**వార్డు సభ్యులకు తెలియదు.. గ్రామసభ జరగలేదు.. కానీ మరుగుదొడ్డి మాయమైంది!**



సిరివెళ్ల(నంది పత్రిక) సిరివెళ్ల మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో మహిళల మరుగుదొడ్డి కూల్చివేత ఘటన ఇప్పుడు స్థానికంగా పెను దుమారాన్ని రేపుతోంది. ప్రజా అవసరాల కోసం కేటాయించిన గ్రామ పంచాయతీ స్థలాన్ని, కనీస ముందస్తు సమాచారం లేకుండా ఒక నిర్దిష్ట వర్గానికి లేదా మతపరమైన అవసరాలకు కేటాయించడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పంచాయతీ ఆస్తి అనేది ప్రజలందరి ఉమ్మడి సొత్తు అని, దీనిని ఏ ఒక్కరికో కట్టబెట్టే అధికారం పంచాయతీ పాలకవర్గానికి లేదని చట్ట నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం సర్పంచ్ లేదా కొందరు సభ్యులు రహస్యంగా తీర్మానాలు చేసుకున్నంత మాత్రాన అది చట్టబద్ధం కాదని, ప్రజా ప్రయోజనార్థం ఉన్న నిర్మాణాలను కూల్చివేసే ముందు గ్రామసభ నిర్వహించి ప్రజలందరి ఆమోదం తీసుకోవాల్సి ఉంటుందని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా వార్డు సభ్యులకు కూడా కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా ఈ కూల్చివేత సాగడం వెనుక ఉన్న అంతర్యాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మహిళల ఆత్మగౌరవానికి సంబంధించిన మరుగుదొడ్డిని తొలగించే ముందు వారికి ప్రత్యామ్నాయం చూపకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదాస్పద నిర్ణయం వల్ల యర్రగుంట్ల గ్రామంలో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా శాంతిభద్రతల సమస్యకు దారితీసే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ యంత్రాంగం ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో ప్రజల ఆందోళన పెరగకముందే అధికారులు స్పందించి, అక్రమంగా కూల్చివేసిన మహిళల మరుగుదొడ్డిని అదే స్థలంలో తక్షణమే పునర్నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అల్టిమేటం జారీ చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారి దృష్టికి తీసుకువెళ్లి, న్యాయపోరాటం చేసేందుకు సైతం యర్రగుంట్ల ప్రజలు సమాయత్తమవుతున్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో హుండీల లెక్కింపు





శ్రీశైలం ఫిబ్రవరి 19(నంది పత్రిక) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,61, 81,535/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 13 రోజులలో ( 06.01.2026 నుండి 18.02.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 124 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 5 కేజీల 550 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 22 యుఎస్‌ఏ డాలర్లు, 10 యు.ఎ.ఇ దిర్హామ్స్, 5 - సౌదీరియాల్స్, 4- సింగపూర్ డాలర్లు, 25 - ఇంగ్లాండు పౌండ్స్, 1 - మలేషియా రింగిట్స్, 100 - ఓమన్ బైసాలు, 15 ఆస్ట్రేలియా డాలర్లు, 5- యూరోలు, 1 కత్తారు రియాల్స్, 1- ఓమన్ రియాల్స్, 100 థాయిలాండ్ భట్స్ ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.



# భూసార పరీక్షలపై విద్యార్థులకు శిక్షణ.



కేసముద్రం, ఫిబ్రవరి 19(నంది పత్రిక):కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి రోడ్ లో గల తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ బాలికల గురుకల పాఠశాలలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కళాశాల, 9వ తరగతి విద్యార్థినులకు భూసార పరీక్షలు, మట్టి నమూనా సేకరించే విధానం, భూసార పరీక్షల వలన కలిగే ఉపయోగాలు, నేల ఆరోగ్యంపై పూర్తి స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో 50 రకాల నమూనాలను సేకరించి భూసార పరీక్ష కిట్ ద్వారా కళాశాలలో పరీక్షించి చేయించి ఫలితాలు తెలుపుతామని వ్యవసాయాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, కళాశాల వైస్ ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేందర్, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పలు ఎరువుల దుకాణాల ఎడిఎ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు.



# వెల్దండలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ ఫిబ్రవరి 19 ప్రతినిధి రామాంజనేయులు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జన్మదిన వేడుకలను సర్పంచ్ మొట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి యువకులంతా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రం చౌరస్తా నుంచి వెల్దండ గ్రామ ఊరు వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క యువకుడు ఛత్రపతి శివాజీ చరిత్రను తెలుసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. దేశం కోసం ధర్మం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ సభ్యులు, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.



# అందరి సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం

## ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి



మహానంది ఫిబ్రవరి 19 (నంది పత్రిక):- అందరి సహాయ సహకారాలతో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేశామని మహానంది దేవస్థానం ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతమైనందుకు దేవస్థానం ఉద్యోగులు,సిబ్బంది, పాత్రికేయులను సత్కరించారు.పోచ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో వివిధ శాఖల అధికారులు,సిబ్బంది మన గుడి మన బాధ్యతగా తీసుకొని సమిష్టి విజయం సాధించారన్నారు.శానిటేషన్ మెరుగు,క్యూలైన్లు అండ్ టైం టు టైం మెయింటెనెన్స్ అన్ని ఏర్పాట్లు సమన్వయం చేసుకొని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించారన్నారు.బ్రహ్మోత్సవాలకు దాతల సహకారం కూడా మరువలేనిదన్నారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన అన్నదాతలు,మజ్జిగ,తాగునీరు అందించిన వారి సేవలను కొనియాడారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఏఈఓ మధు మాట్లాడుతూ దేవస్థానం అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు రాత్రి పగలు తేడా లేకుండా పనిచేశారన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టారన్నారు. పోలీస్, వైద్య,స్వచ్ఛంద సేవకులు, ఎన్సిసి, స్కౌట్,వివిధ శాఖల అధికారులు తమ వంతు కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి,నీలకంఠేశ్వర రాజు,సుబ్బారెడ్డి,అర్చకులు మణికంఠ శర్మ,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సెమినార్ లో ప్రశంసలందుకున్న కల్వల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్.




కేసముద్రం, ఫిబ్రవరి 19(నంది పత్రిక): స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ (ఎస్ సి ఈ ఆర్ టి) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌లో కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ కు ప్రత్యేక గుర్తింపు సాధించారు. మ్యాథమెటిక్స్ బిహైండ్ మిడ్ డే మీల్ - రియలిస్టిక్ అప్రోచ్ టు లర్నింగ్ మ్యాథమెటిక్స్ అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధన పత్రం రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకుంది. మహబూబాబాద్ జిల్లా నుంచి గణితశాస్త్ర విభాగంలో ఎంపికైన ఏకైక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కావడం విశేషం. మధ్యాహ్న భోజన పథకంలో ఉపయోగించే గణిత సూత్రాలను అన్వయిస్తూ విద్యార్థులకు గణితాన్ని, నిత్యజీవితానికి అనుసంధానం చేసి, విశ్లేషణాత్మక దృష్టిని పెంపొందించే వినూత్న ప్రయత్నానికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ను అభినందించారు.



# వైద్య ఆరోగ్య - స్త్రీ శిశు సంక్షేమ శాఖలపై కలెక్టర్ సమీక్ష





**క్షేత్ర స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్, ఫిబ్రవరి 19(నంది పత్రిక): క్షేత్రస్థాయిలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసే భ్రూణ హత్యల నివారణ, మాతా శిశు హత్యల తగ్గుదల, ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖలపై ప్రోగ్రాం అధికారులు, మండల వైద్యాధికారులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులు, సూపర్ వైజర్ లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు మరణాలను తగ్గించాలని, భృణ హత్యలను నివారించాలని, క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ నిర్వహించాలని, లింగ నిర్ధారణ చేయడం నేరమని తెలియజేసే విధంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అన్ని శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆడపిల్లలను సంరక్షించాలని, ప్రస్తుత ఆధునిక వైద్యశాస్త్రంలో సాధించిన ప్రగతి వలన గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిని పరీక్షించేందుకు అనేక ఆధునిక వైద్య పరికరాలు, సౌకర్యాలు, ప్రక్రియలు పరీక్షలు, చౌకగా అందుబాటులో ఉన్నందున, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి దుర్వినియోగం చేస్తున్నారని, దీనిని అరికట్టేందుకు, ప్రభుత్వం (నియంత్రణ మరియు దురుపయోగ నివారణ చట్టం) 1994 పిసిపిఎన్డిటి, ప్రవేశపెట్టి క్షేత్రస్థాయిలో నిఘా, తఖీలు నిర్వహించి పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ చట్టంపై మరింత వేగంగా జిల్లాలో అవగాహన కల్పించాలని సూచించారు. అందుకు క్షేత్రస్థాయిలో అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, సిడిపిఓలు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో కలిసి పనిచేసి చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని సూచించారు. అందుకు పోలీస్ యంత్రాంగం సహాయం తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారంతో పాటు చిన్న పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్య బోధనలు అందించాలని, స్త్రీ, శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పక్కాగా క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ తనిఖీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఆడపిల్లలను సంరక్షించాలని, భృణ హత్యలకు అస్సలే పాల్పడవద్దని, పుట్టే శిశువు ఆడ, మగ అయినా స్వీకరించాలని, అందుకు స్వచ్ఛంద సంస్థలు, జిల్లా స్థాయి కమిటీలు, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పని చేస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పక్కాగా ఈ చట్టంపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ప్రతి మాసము క్రమం తప్పకుండా ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న హాస్పిటల్స్ ను గుర్తించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సంక్షేమ శాఖ అధికారిని సబిత, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, అన్ని మండలాల వైద్య అధికారులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో పెరుగుతున్న దుమ్ము కాలుష్యం



వెల్దండ ఫిబ్రవరి 19 : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో దుమ్ము కాలుష్యం స్థానికులకు పెద్ద ఆందోళనగా మారింది. మండల కేంద్రంలో ఓ ఇంటి ముందు పార్కింగ్ చేసిన కారు మీద ఉన్న దుమ్మును చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. 2026 ఫిబ్రవరి నాటికి తాజా సమాచారం ప్రకారం ఇక్కడ గాలి నాణ్యత (ఏక్యూఐ) 107 నుండి 161 మధ్యాహ్నం నమోదు అవుతుందని ప్రముఖ సామాజికవేత్త రామాంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన కారణాలుగా ఉన్న మైనింగ్ కార్యకలాపాలు, రవాణా ఖనిజాలను తరలించే భారీ వాహనాల వల్ల విపరీతమైన దుమ్ము రేగుతోందని , దీనివ ల్ల స్థానికుల్లో దగ్గు , కంటి మంటలు శ్వాసకోశ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు భారతదేశంలో ట్రక్కులు కేవలం మూడు శాతం మాత్రమే ఉన్న వాటి ద్వారా 53% దుమ్ము కాలుష్యం వెలువడి తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుందని స్థానికులు వాపోతున్నారు.

# సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



వెల్దండ ఫిబ్రవరి 19 ప్రతినిధి రామానుజన్ : నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను తాసిల్దార్ భీష్వ కార్తీక్, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ లు కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం పాఠశాను సందర్శించిన ఆయన విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. భోజన నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ అలీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, నాయకులు ముదిగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థలో అవినీతిపై ప్రభుత్వం ఉక్కుపాదం..

## 8 మంది ఇంజినీర్ల సస్పెన్షన్...

హైదరాబాద్, ఫిబ్రవరి 19 :( నంది పత్రిక) దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది.

**అవినీతిపై ఫిర్యాదులు..** విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి.

**డిజిటల్ మార్గాల్లో లంచాల స్వీకరణ..** విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమనార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్కరించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికారులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు ( ఏ డి ఈ ), అసిస్టెంట్ ఇంజినీర్లు ( ఏ ఈ ), సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది.

**ప్రభుత్వం కఠిన వైఖరి..** అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే




ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

# విద్యుత్ షాక్ తో కాడేద్దు మృతి

## -రైతుకు రూ. 80 వేల రూపాయల నష్టం

## -ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి19 జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన మంద రాజేందర్ అనే రైతు కాడేద్దు విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందింది. బాధిత రైతు, గ్రామస్తుల కథనం ప్రకారం మంద రాజేందర్ అనే రైతు తన కాడేద్దును ఎడ్ల కొట్టంలో కట్టివేశాడు. దీంతో గురువారం ఉదయం సుమారుగా 5 గంటల సమయంలో తన కొట్టంలో అమర్చిన ఫ్యాన్ విద్యుత్ వైర్లు తెగిపోవడంతో..ఆ వైర్లు కాడేద్దుకు తగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే ఆకాడేద్దు మృతి చెందినట్లు వారు తెలిపారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిన కాడేద్దుతో ఆ రైతుకు రూ. 80 వేల రూపాయల నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా ఆ రైతును ఆదుకునేలా కృషి చేయాలని గ్రామ సర్పంచ్ మంద సుధాకర్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాడేద్దు మృతి చెందగా పశు వైద్యాధికారి డాక్టర్ గుత్తికొండ రాకేష్ శర్మ సంఘటన స్థలానికి చేరుకొని, కాడేద్దు మృతి చెందిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# దూసుకు వస్తున్న ఎఐ..అప్రమత్తతే ముఖ్యం !

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

## హైకోర్టులో రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై విచారణ

తనపై భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసులు కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచార సభలలో తనపై నిరాధార, అనుచిత ఆరోపణలు చేశారంటూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఫిర్యాదు చేయడంతో రేవంత్ రెడ్డిపై రెండు కేసులు నమోదయ్యాయి. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్ స్టేషన్‌లలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలంటూ ముఖ్యమంత్రి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

# 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

## తొలిరోజు వర్నర్ ప్రసంగంతో ప్రారంభం

## 28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

### కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

### ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు

ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com